నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 14 జూలై 2025
పేజీలు 10




## ఆ..ఆర్పీల పాలిట కనకమాలక్ష్మి!?

చడిచప్పుడు లేకుండా బాగా మేస్తూ

అవినీతికి వంత పాడుతున్న ఆడిటింగ్ అధికారులు

అభివృద్ధికి నోచుకోక చతికెల పడుతున్న మహిళా సంఘాలు

నిజాయితీ ఆర్పిలకు చెల్లు "చీటీ" కోటీశ్వరులుగా మరికొందరు అవతారం
- జీతం గీతం లేక ప్రేక్షక పాత్రలో ఆఫీస్ బేరర్స్

- ఇది పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో అవినీతి భాగోతం

04 పేజీలో










## కనంపల్లిలో
# కల్తీ "కర్రం"టోళ్లు

- అరకిలో మీటర్ మేర సర్వీస్ వైర్ తో సరఫరా
- ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత...?



- గార్లదిన్నె ట్రాన్స్‌కో ఏఈ ప్రేక్షక పాత్ర ..!
- ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే స్పందిస్తారా ..?

అనంతపురం మేజర్ న్యూస్: గార్లదిన్నె మండల పరిధిలోని కనం పల్లిలో కల్తీ "కర్రం"టోళ్లు వ్యవహారం యావత్ మండల ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వివరాల్లోకెళితే కణంపల్లి ఎస్సీ కాలనీలో ఉంటున్న సర్వీస్ ను కనంపల్లి హైవే కి మార్చి, కర్రల సహాయంతో కేటగిరికి టు కి సంబంధించి

మిగతా 3లో









## ప్రముఖ సినీ నటుడు, కోట శ్రీనివాసరావు మృతి పట్ల సంతాపం..

**తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి. సినీ నిర్మత..**



కూడేరు మేజర్ న్యూస్: భారతీయ సినిమా, చిత్ర సీమలో ముఖ్యంగా తెలుగు చిత్రసీమ కు ఆయన అందించిన సేవలు అమూల్య మైనవి అని తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, సినీ నిర్మత శ్రీధర్ చౌదరి ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన ఆంధ్రప్రభ తో మాట్లాడుతూ కోటా శ్రీనివాసరావు విలక్షణమైన నటనతో, విలక్షణమైన పాత్రలతో ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అయన కేవలం నటుడిగానే కాకుండా, ఒక ప్రజా ప్రతినిధిగా కూడా విజయవాడ తూర్పునియోజక వర్గం ఎమ్మెల్యేగా తన వంతు ప్రజలకు సేవలు అందించారు.. రాజకీయాలలో కూడా నిజాయితీగా తన పాత్ర పోషించారు ఆయన మృతి తెలుగు చిత్రసీమకు, అభిమానులకు, కుటుం బ సభ్యులకు, ఎంతో తీరని లోటు వారికి ఆత్మకు శాంతి కలగాలని భగ వంతుడిని కోరుకొంటున్నాను, కుటుంబానికి, సన్నిహితులకు నా ప్రగాఢ సానుభూతి..నీ నవ్వే చాలు సినిమా సినీ నిర్మాత శ్రీధర్‌చౌదరి తెలియజేశారు.

## పోలీసుల అదుపులో బైక్ దొంగలు

**- గత కొన్ని రోజులుగా పోలీసులకు ముచ్చెమటలకు పట్టిస్తున్న బైక్ దొంగలు - ఎట్టికేలకు పోలీసులకు చిక్కారు.**

**- ముగ్గురుని అదుపులోకి తీసుకొని విచారణ.**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్ టౌన్ ,టూ టౌన్, 3 టౌన్, ఫోర్త్ టౌన్, రూరల్ పరిధిలో,గత కొన్ని నెలలుగా బైక్ దొంగతనాలు, చేస్తూ పోలీసులకు చిక్కకుండా ముప్పు తిప్పలు పెడుతున్న ముగ్గురు దొంగలు పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు,, వారి వద్ద నుంచి కొన్ని బైక్లను రికవరీ చేసినట్లు సమాచారం, ఈ దొంగలు చైన్ స్నాచింగ్ లకు పాల్పడి ఉంటారన్న ,అనుమానంతో లోతుగా దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం. నేడు లేదా రేపు మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యం

**- రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే మా లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుగా ఉన్నత పాఠశాల ఆవరణములో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) రోటరీ క్లబ్, ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు కలవల సుకన్య జ్ఞాపకార్థం భర్త కలవల మురళీధర్, కుమారుడు కలవల నాగతేజ, కోడలు కలవల సర్వాణి, మనవళ్లు మీహాన్, దిశాన్ (సుకన్య సిల్క్స్- ధర్మవరం) నిర్వహించడం జరిగిందని, అందుకు దాతలకు కృతజ్ఞతలను తెలుపుతూ దాతలను, కంటి వైద్యులను ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వేలాదిమందికి కంటి ఆపరేషన్ లను నిర్వహించి, కంటి వెలుగును ప్రసాదించడం జరుగుతుందని తెలిపారు. నేటి ఈ శిబిరంలో 143 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో 114మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరము రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ - శ్రీ సత్య సాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. కంటి ఆపరేషన్లకు బెంగళూరుకు ఉచితంగా బస్సులో తీసుకొని వెళ్ళుట, భోజన వసతి, కంటి అద్దాలను పంపిణీ చేయటం లాంటివి నిర్వహించడం జరిగిందని తెలిపారు. కంటి నిపుణులు సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. గత నెలలో ఆపరేషన్ చేసిన వారికి ఉచితంగా కంటి అద్దాలను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. శిబిరం చైర్మన్ గా కలవల మురళీధర్ వ్యవహరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న కుమార్, రమేష్ బాబు, రామకృష్ణ, శివయ్య, కొండయ్య, శ్రీనివాసరెడ్డి, అంబికా, కృష్ణమూర్తి, బండారు వెంకటాచలం, సుదర్శన్ గుప్తా, డాక్టర్ నరసింహులు, పెద్దారెడ్డి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షులు సుమలత, కార్యదర్శి లక్ష్మి, రాజేశ్వరి దేవి పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ హామీల వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి

### వైసీపీ సోషల్ మీడియా జిల్లా కార్యకర్తలకు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలులో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి సోషల్ మీడియా జిల్లా కార్యకర్తలకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో సోషల్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు నరేంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన సోషల్ మీడియా విభాగం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా అనంత వెంకట్రామిరెడ్డి, సోషల్ మీడియా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు రమేష్ గౌడ్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెన్నం శివారెడ్డి, సోషల్ మీడియా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబా సలాం, జడ్పిటిసి నీలం భాస్కర్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా కాలందర్, ఇంటలెక్చువల్ ఫోరం తానిషా, కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఈనెల 20 నుంచి ప్రారంభం కానున్న 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కు సంబంధించిన పోస్టర్లను అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ నేతలు వైసీపీ అధినేత వైయస్ జగన్ పై చేస్తున్న విమర్శలను, అసత్య ప్రచారాలను సోషల్ మీడియా విభాగం సమర్ధవంతంగా ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



శింగనమల, మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని నాయనవారిపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది కాలంలో అందచేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు తెలుపుతూ ఇంటింటికీ కర పత్రాలను పంపిణీ చేయడం జరిగింది.అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను రూ.7 వేలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదే అని తెలిపారు.పింఛన్ ను పెంచి, పేద కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా చంద్రబాబు అండగా నిలిచారని అన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంట్లో ఆత్మీయ స్వాగతం లభించిందని తెలిపారు. ప్రజాప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం గురించి వివరించడం జరిగింది. భవిష్యత్తులో రాష్ట్ర గతిని మార్చే అభివృద్ధి ప్రణాళికలను కూడా వివరించారు.నాయనవారిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసి తీరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ ,ఏపీఓ భాగ్యలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సింగిల్ విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవమ్మ,మాజీ జెడ్పిటిసి శాలిని, సీనియర్ నాయకులు మారుతి నాయుడు, ఉలికల్లు రంగారెడ్డి, లాయర్ ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ గాండ్ల రమేష్, కాయల అనిల్ కుమార్ యాదవ్, చితంబరి దొర,సన్న నారాయణ, రాజు, బోయ సత్యనారాయణ, కాయల రమణ, మాసుల చంద్ర,బోయ నాగముని, బోయ సుధాకర్, వీరాంజి, బండి పరుశురామ్, పుల్లయ్య నాయుడు, శివ యాదవ్, సత్తిబాబు, ఓబిరెడ్డి, నాయనవారి పల్లి గ్రామస్థులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి తెదేపా లక్ష్యం

### క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద రాజులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : మహిళ అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని కనేకల్లు తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ అనందు రాజులు అన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కనేకల్ 124 బూతులో పర్యటించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ అనంతరాజులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నాడు అన్నారు. తల్లికి వందనం లో భాగంగా ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేసి మహిళల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన గంగలాపురం వంతెన పనులు అయితేనేమి ఎర్రగుంట వద్ద వంతెన పనులు అయితేనేమి నూతన బ్రిడ్జి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నోచోట్ల సిసి రోడ్లు నిర్మించామన్నారు. అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ ముందుంది అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ రాయదుర్గం మార్కెట్ యాడ్ సభ్యులు చాంద్ భాషా, మేజర్ పంచాయతీ సభ్యులు నాగభూషణం, ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు కందూరి చంద్రశేఖర గుప్తా, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, ఎల్ఐసి గోపాల్, రంగనాథ్, కోరి శేఖర్, గామేష్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య ప్రాంతాన్ని పరిశీలించిన డి.ఎస్.పి



కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండలంలోని బడవాండ్లపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ ఈనెల 11న హత్యకు గురయ్యాడు. ఆది వారం డీఎస్పీ శివన్నారాయణ స్వామి, కదిరి రూరల్ అప్ గ్రేడ్ సీఐ నిరంజన్ రెడ్డిలు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. సందర్భంగా గ్రామస్తులను, మృతుడి కుటుంబ సభ్యులను హత్య ప్రాంతం వద్ద డిఎస్పి విచారించారు.

## కారు, ద్విచక్ర వాహనం ఢీ

### వ్యక్తి పరిస్థితి విషమం



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని కాగానిపల్లి వద్ద గల నాలుగు రోడ్ల కూడలిలో కారు మరియు ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలోని బి గొల్లపల్లి గ్రామానికి చెందిన అశోక్ కుమార్ (32) అను వ్యక్తి తన ద్విచక్ర వాహనంలో వెళుతూ కదిరి నుంచి బెంగళూరుకు వెళుతున్న కారు రెండు ఢీ కొనడంతో అశోక్ కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో వెంటనే ఢీ కొట్టిన కారు యజమాని తన కారులో గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు చేయించారు. వైద్యులు ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో మెరుగైన వాహనంలో తరలించారు.

## బి ఫార్మసీ ఫైనల్ ఇయర్ డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధించిన

### విద్యార్థిని శ్రేయకు అభినందనలు వెల్లువ




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం టౌన్ వైడ్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ శ్రీ వెంకటేశ్వర మ్యూజికల్స్ అధినేత టీజీ సుబ్రహ్మణ్యం కుమార్తె శ్రేయ తిరుపతి లో సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో బి ఫార్మసీ ఫైనల్ ఇయర్ డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్ పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ కాలేజీ సిబ్బంది తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. హిందూపురం పట్టణంలో పలువురు ఆర్యవైశ్య సంఘం వారు అలాగే ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు తదితరులు విద్యార్థికి శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని శ్రేయ ను ఆశీర్వదించారని తండ్రి టిజి సుబ్రహ్మణ్యం తెలిపారు.





# కనంపల్లిలో కల్తీ“కర్రం”టోళ్లు

▸▸ **మొదటి పేజీ తరువాయి**

విద్యుత్ సరఫరాను అందిస్తున్నారు. విద్యుత్ సౌకర్యం కోసం దరఖాస్తు చేసుకుంటే వింత పోకడలతో నానా కొర్రీలు పెట్టే విద్యుత్ అధికారులు వడ్డించేవాడు మనవాడైతే కడబంతిలో ఉన్న దక్కేది దక్కుతుంది అన్న చందంగా విద్యుత్ శాఖ ఏఈ అందిన కాటికి దండుకుని ఇష్టానుసారంగా సర్వీసులను అందిస్తున్నాడు అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మరొక వింత పొగడ ఏమిటంటే సింగిల్ పేస్ లైన్ ఏర్పాటు చేయవలసిన అధికారులు ఏకంగా అర కిలోమీటర్ సర్వీస్ వైర్ తో విద్యుత్ ను అందించారు.

**విద్యుత్ ప్రమాదాలు జరిగితే ఎవరిది బాధ్యత -**

అరకిలో మీటర్ మేర సర్వీస్ వైర్ తో విద్యుత్ సరఫరా చేస్తున్న అధికారులు... విద్యుత్ ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.... విద్యుత్ను వినియోగించుకుంటున్న లబ్ధిదారుడు వహిస్తాడా.... లేక గార్లదిన్నె మండలం ట్రాన్సకో ఏఈ వహిస్తాడా... ఈ సంఘటనపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన... ఫలితం లేకుండా పోయింది...

**ట్రాన్స్ కో ఏఈ సారు ప్రేక్షకు పాత్ర వీడండి**

ట్రాన్స్కో నిబంధనల మేరకు ఒక కరెంటు స్తంభం నుండి 35 నుంచి 50 మీటర్ల లోపే సర్వీసు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే అర కిలోమీటర్ మేర సర్వీసులు ఇవ్వడంలో... ఏమిటి ఈ ఉత్సాహం అని అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. గార్లదిన్నె ట్రాన్స్ కో ఈసారి ఇప్పుడైనా ప్రేక్షక పాత్ర విడాలని వ్యవసాయ రైతులు వేడుకుంటున్నారు. హైవే కి సంబంధించి పెద్దపెద్ద వాహనాలు సర్వీస్ వైరుకు తగిలి ప్రమాదాలు సంభవిస్తే ఎట్లా సారు మనిషి ప్రాణాలు పోతే గాని స్పందిస్తారా. ఏదైనా ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత మండల స్థాయి ట్రాన్స్కో అధికారికి ఉందని ఆ విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులైన స్పందించి ఈ సమస్యకు పరిష్కారం మార్గాన్ని చూపుతారని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



## జడ్పీ కార్యాలయ ప్రాంగణంలో ఏక్ పేడ్ మాకీ నామ్

### కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని సుంకర నవినీని అభినందించిన జడ్పీ చైర్పర్సన్ గిరిజమ్మ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ పథకమైన ఏక్ పెడ్ మాకీ నామ్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న కేంద్రీయ విద్యాలయ మూడవ తరగతి విద్యార్థిని సుంకర నవనీతో కలిసి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ మొక్కలు నాటారు. ఇదేవిధంగా గ్రీన్ అనంతపురం గ్రీన్ ఆంధ్ర గ్రీన్ ఇండియా కోసం కృషి చేయాలని ఆమె చిన్నారి నవనీని అభినందించారు.

## 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానము అమలు చేయాలి...

**2003 ఉపాధ్యయఫోరమ్, ఏపీ కు ఏపీ వైయస్సార్ టి ఏ సంపూర్ణ మద్దతు**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు, 2004 సెప్టెంబర్ 1 ముందు, తరువాత జాయిన్ అయినవారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఫోరం ఈనెల 18న స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు, ఉమ్మడి అనంతపురం జిల్లా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులచే శాంతియుత నిరసన ప్రదర్శన నిర్వహించ తలపెట్టినది. కేంద్ర ప్రభుత్వం ఏమో 57ను అమలు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు. వారు ఈ సందర్భంగా డీఎస్సీ 2003 ఫోరమ్ కన్వీనర్లు శ్రీ ఎం వి ప్రసాద్, ఏ నాగభూషణం, కే శ్రీనివాసులు, కే సాయినాథ్ రెడ్డి,ఎం కట్ట య్యా ఏపీ వైఎస్ఆర్టిఏ మద్దతు కోరడం జరిగింది. అందుకు ఏపీ వైఎస్ఆర్టీఏ వారికి సంపూర్ణ మద్దతును ప్రకటించిందని ఏపీ వైఎస్ఆర్ టిఏ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గౌడ్ తెలిపారు.

## ఘనంగా బోనాల పండుగ - తొగట కులస్తులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణములోని నేసే పేటలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి ఆలయం ఆధ్వర్యంలో దాదాపు 100మంది మహిళలు బోనాల పండుగను, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తల పైన బోనాలను పెట్టుకొని ఆనంద పాటలతో దుర్గమ్మ తల్లిని ఆరాధించారు. గ్రామ దేవత అయిన దుర్గమ్మ తల్లి అమ్మవారిని ప్రతి సంవత్సరం ఆషాడ మాసం తర్వాత బోనాల పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ కమిటీ చైర్మన్ దాసరి వెంకటేశులు ( చిట్టి), అధ్యక్షులు బంధనాదం రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ, కోశాధికారి బండి నాగరాజ్ తెలిపారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతోనే నేడు ధర్మవరం పట్టణ ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవ సేవను అలవర్చుకున్నప్పుడే కుటుంబం సుఖశాంతులతో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో తొగట కులస్తుల కుటుంబీకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండాపురంలో మొహరం వేడుకలు

### మొహరం వేడుకలలో హెమ్మనూరు బ్రదర్స్



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం పరిధిలోని కొండాపురం గ్రామంలో శివరామ్ ఫౌండేషన్ చైర్మన్, వైసీపీ నియోజకవర్గ నాయకులు హెమ్మనూరు సుదర్శన్ శర్మ, సోమశేఖర్ శర్మ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మొహర్రం వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పది రోజులు క్రితం గ్రామంలో ప్రారంభమైన వేడుకలను మొదటి రోజు ప్రత్యేక ప్రార్థనలు చేసి గుండాన్ని తవ్వి పీర్లను సుందరంగా అలంకరించారు. మసీద్‌లలో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లకు ఆయా గ్రామాల్లో భక్తులు పూలు, దట్టీలు సమర్పిం చారు. గ్రామంలో రాత్రివేళ మహిళల ఆటపాటలతో బొడ్డెమ్మలతో సంప్రదా య నృత్యాలు చేశారు. హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట దప్పుల చప్పుడులతో ఆడిపాడిన అలయ్ బలయ్ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సుదర్శన్ శర్మ, సోమశేఖర్ శర్మ గ్రామస్తుల తో కలిసి అలావ్ తొక్కి గ్రామ ప్రజలను ఉత్తేజపరస్తూ గ్రామ ప్రజలను ఆకర్షించారు. తెల్లవారుజామున మొహర్రం వేడుకల్లో భాగంగా పీర్ల సవారీతో గ్రామ వీధుల్లోకి రాగా భక్తులు దారిపోడవునా నీరుపోసి మొక్కులు తీర్చుకు న్నారు. ప్రతి రోజు రాత్రి దప్పుచప్పులతో నృత్యాలు చేస్తూ, గ్రామాల్లో పీర్లను ఊరేగించారు. ఆఖరు రోజు ఆదివారం ప్రత్యేక పూజలు చేసి షర్బత్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం పంచాయతీ పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మహిళలు, పిల్లలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే లక్క చిన్నపరెడ్డి 108వ జయంతి సందర్భంగా నివాళులర్పించిన తెదేపా వైసిపి నాయకులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రైతుల పాలిటి పెనిది కీర్తిశేషులు లక్క చిన్నపరెడ్డి 108వ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన ఉన్నటువంటి కీర్తిశేషులు లక్క చిన్నపరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆనంద రాజులు, చంద్రశేఖర్ గుప్త, బీటీ రమేష్, చాందు భాష, నాగభూషణం, గోపాల్, ఎల్ఐసి నాగప్ప, కృష్ణారెడ్డి, అయోధ్య, రామిరెడ్డి, బ్యాంక్ రాజన్న, గొర్ల సత్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ సోమన్న, పాటిల్ బ్రహ్మానంద రెడ్డి, మారేంపల్లె మారెన్న, ఆది సద్గురు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, తిక్కన శేషారెడ్డి, రామకృష్ణారెడ్డి, బ్యాంక్ దేవేంద్ర, మంజునాథ్, గోపాల్ రెడ్డి, షబ్బీర, నాగిరెడ్డి, రామకృష్ణ, చిన్నపరెడ్డి, శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయము నందు పూజలు చేయించి వారి కుటుంబాన్ని భగవంతుడు చల్లగా చూడాలని కోరుకున్నారు.

## మా దీక్షలు ప్రభుత్వానికి పట్టవా - మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ఆవేదన



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా గత 17 రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కూడా ప్రభుత్వంకు పట్టదా అని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల విభాగం అధ్యక్షులు బొగ్గు నాగరాజు, కార్యదర్శి బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు 17వ రోజుకు రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరాహార దీక్షలు చేస్తున్న కూడా కూటమి ప్రభుత్వం కనికరించలేకపోవడం, స్పందించకపోవడం దారుణము కాదా అని వారు ప్రశ్నించారు. జీవో నెంబర్ 36 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఏడు సంవత్సరాలుగా సమ్మెలు ధర్నాలు నిరసనలు తెలియజేస్తూ, జీతాలు పెంచాలని, ఉద్యోగాలను శాశ్వతం చేయాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, హెల్త్ అలవెన్స్ కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులు మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్న డిమాండ్లను తాము ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు లిఖిత పూర్వకంగా తెలియజేసిన కూడా స్పందించకపోవడం దారుణమని వారు మండిపడ్డారు. అదేవిధంగా 60సంవత్సరాలు ఉద్యోగ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని వారు తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్న కార్మికుల అభివృద్ధి, సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిసారి ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని వారు సూటిగా ప్రశ్నించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు నిరవేదిక సమ్మె కూడా కొనసాగుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనీల్, జయకృష్ణ, చెన్నకేశవులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**లేదంటే ఛలో విజయవాడకు పిలుపునిస్తాం**

**నిరవధిక సమ్మెలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున**



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాయదుర్గం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు నేటి నుంచి నిరవధిక సమ్మెకు చేపట్టారని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున అన్నారు. పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆదివారం మొదటి రోజు నిర్వహిక సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేసి సమ్మె ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడం సమంజసం కాదన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 16న చలో విజయవాడ చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, నాయకులు నరసింహులు, బసప్ప, ఇస్మాయిల్, రాము, శివమ్మ , రహంతుల్లా పాల్గొన్నారు.




# ఆ.. ఆర్పీల పాలిట కనకమాలక్ష్మి!?

**మా తల్లి బంగారు కనక "మాలక్ష్మి ఏమీ చేయదు, అవినీ తి అక్రమాలకు వంతగా ఆ ఆర్పీల పాలిట నిజంగానే స్వర్ణ యుగాన్ని ఇంటిముందుకే తెప్పిస్తోందంటూ ఆ శాఖలో పెద్ద చర్చ జరుగుతోంది. కష్టం లేకుండా విధి విధానం మరిచి చడిచప్పుడు లేకుండా అందిన కాటికి బాగా మేస్తూ ఆఖరికి అవినీతి ఆట కట్టించే ఆడిటింగ్ అధికారులకు సైతం కాసింత చేయి తడిపి బిర్యాని పెట్టి పంపిస్తున్నాము అంటున్నట్లుగా ఆ సంస్థలో కొందరు విమర్శిస్తున్న నిజంగానే ఆ కొందరు ఆర్పీల పాలిట మా తల్లే "కనక"మాలక్ష్మి. గుర్తింపు లేదు, చిన్న స్థాయి నుండి పెద్ద పోస్టును ఒడిసి పట్టి రెండు జిల్లాల అధికారిగా మెప్మాకే పీడీగా ఎదిగిన ఉమ్మడి కరువు జిల్లా అనంతలో మహిళా సంఘాల అభివృద్ధి అల్లంత దూరమే.**

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

అలా అని ఆ సంస్థలో పనిచేసే అందరూ కాదు కొందరు నిజాయితీగా పనిచేసే ఆర్పీల పరిస్థితి మాత్రమే బాగోలేదు. ఆ తక్కిన ఆర్పీలంతా ఆ ఉన్నత అధికారి సహకారంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అవినీతి అక్రమాలతో లక్షాధికారులుగా కాదు కోటీశ్వరులుగా ఎదిగిపోయారట. ప్రభుత్వానికి పలువురు దొంగ లెక్కలు చూపుతూ అందిన కాటికి మహిళా సంఘాలకు అందాల్సిన డబ్బును భోంచేస్తున్నారు పుష్టిగా. వీరిని నియంతించాల్సిన ఆఫీస్ బేరర్స్ ( ఓబీలు ) జీతం, గీతం లేక చెక్ పవర్ ఉన్న అవినీతి ఆర్పీల ఆట కట్టించలేక ప్రేక్షక పాత్రకే పరిమితం అయ్యారని ఆరోపణలు వెంటా డుతున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే... ఇదివరకే "మేజర్ న్యూస్" జులై 8న కలెక్షన్ మెప్మాలో స్కామ్ లు. ప్రభుత్వం పంపిణీ చేసిన కనిపించని మోపిడ్ ఎలక్ట్రికల్ స్కూటర్లు, శిక్షణ అనంతరం ఇచ్చిన కుట్టుమిషన్లలో దొంగ లెక్కలు, అన్ని రకాల రుణాలు, శిక్షణ, పేదరిక నిర్మూలనలో అడుగడుగునా దోపిడీ అంటూ ప్రముఖంగా "మేజర్ న్యూస్" కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంపై పలువురు నిజాయితీ ఆర్పీలు, ప్రజా, స్వచ్ఛంద సంస్థల సభ్యులు స్పందించారు, హర్షించారు కూడా. అయితే ఈ సంస్థలో మరింత అవినీతి వెలుగులోకి వస్తూనే ఉంది...

### రుణాలు మంజూరు అయితే.. ఆర్పీల ద్వారా "కనక"మాలక్ష్మికి పండగే

పేదరిక నిర్మూలన కోసం మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేయాలనే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం, బ్యాంకుల ద్వారా విరివిగా సబ్సిడీ రుణాలు, పావుల వడ్డీ రుణాలు మంజూరు చేస్తుంది. ఇక్కడే అసలు తిరకాసు దాగి ఉంది. వ్యక్తిగతంగా ఇచ్చే రుణాల్లో మంజూరుకే సవాలక్ష ఆంక్షలు, ప్రజా ప్రతినిధుల సిఫారసు అంటూ వేళల్లో దరఖాస్తులు వస్తే కొందరికి మాత్రమే ( కొంతమందికి ఇచ్చిన వారికే మళ్ళీ మళ్ళీ) పెట్టి తొలి దోపిడీ పాల్పడుతున్నారని, ఇక సాధారణ రుణాల విషయానికి వస్తే ఒక్కో గ్రూపులో పదిమంది వరకు సభ్యులు ఉంటారు. ఒక గ్రూపుకి ప్రభుత్వం ఎంత లేదన్న 30 లక్షల నుండి 50 లక్షలు వరకు రుణం మంజూరు చేస్తుంది. ఆ రుణం మంజూరైన సమయంలోనే పుస్తకం రాయాలి, పుస్తకం రాసిన వ్యక్తికి ఇవ్వాలి, ఆర్పి లకు, ఓబీలకు ఆపై అధికారులకు కాసింత కాసింతగా నే ఇచ్చుకోవాలి అంటూ ఒక్కో గ్రూపు నుండి 6000 నుండి 10000 వరకు అక్రమంగా వసూలు చేస్తారు అన్నది అక్షర సత్యం. ఆ వసూలు చేసేది కూడా ఎవరూ కాదు ఆ కొందరు ఆర్పీలేనట. దాదాపు 40 నుండి 50 గ్రూపులకు ఒక ఆర్పి ఉంటారు. ఈ లెక్కన 18 వేల మహిళా గ్రూపులు ఉన్నాయి. మరి కొంచెం కొంచెంగా వసూలు చేసే ఈ మొత్తం ఎంత అవుతుందో మీరే లెక్కేసుకోండి. అది కూడా ప్రతి ఏటా కోట్లలోనే ప్రభుత్వం రుణం మంజూరు చేసిన ప్రతిసారి ఆ ఆర్పీలు మహిళా సంఘాల నుండి అక్రమంగా వసూలు చేస్తూ ఉన్నతాధికారైన "కనక" మాలక్ష్మికి అదే అదే మెప్మా పిడికి చడిచప్పుడు లేకుండా అందిస్తూ పండగ చేసుకుంటున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కొందరైతే ఏకంగా ఆర్పీలు ఆ సంస్థలో తిష్ట వేసి యథేచ్ఛగా మహిళా సంఘాలకు అందాల్సిన డబ్బులను కూడా వాడేసుకుంటున్నారని, బినామీ పేర్లతో సబ్సిడీ రుణాలు కూడా అందుకుంటున్నారని తెలిసింది.

అయితే అవినీతి ఆట కట్టించాల్సిన ఆడిటింగ్ లో డొల్లతనం ఉన్న కారణంగా అక్రమాలకు పాల్పడే ఆర్పిల పై ఉన్నత అధికారికి భారీగా ముడుపులు ఇస్తూ ఎలాంటి చర్యలు లేకుండా ఎందరో తప్పించుకున్నారని తెలిసింది. ఉదాహరణకు నేతాజీ నగర్ లో ఓ ఆర్పి, నవోదయ కాలనీలో మరో ఆర్పి, ఉద్యోగస్తుల భార్యలు కూడా సంఘాల్లో ఉన్నారు అంటే.. మీరే ఆలోచించండి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో ఏం జరుగుతుందో. చెక్ పవర్ ఉన్న ఓబీసీలకు జీతం లేకపోవడం, జీతం తీసుకుంటున్న ఆర్పిలకు చెక్ పవర్ లేకపోవడంతో యథేచ్ఛగా తప్పించుకుంటూ కోటీశ్వరులుగా పలువురు అవతారం ఎత్తుతున్నారు.. జీతం లేదు కదా అని కొందరు ఆఫీస్ బేరర్స్ అభాధ్యతగా అసలు సంఘాలకు ఎంత వసూలు అవుతుంది, వడ్డీ ఎంత, బ్యాలెన్స్ ఎంత అన్నది కూడా పరిశీలించకుండా మాకు కొంచెం చూసుకోండి అన్నట్లుగా వ్యవహారం తయారైందన్న బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైకి మాత్రమే మహిళా సంఘాలకు పావులా వడ్డీ అని చెబుతూ ప్రతినెలా కట్టాల్సిన ఇన్స్టాల్మెంట్ ల కంటే అదనంగా ఒక్కో సంఘం నుండి వడ్డీకి 4-5 నెలలు కంతులు కట్టేలా కొందరు ఆర్పీలు గుడ్డిగా మహిళా సంఘాల చేత వసూళ్లు చేసుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. అయితే ఆడిటింగ్ లో ఉన్న డొల్లతనమే మెప్మాలోని అవినీతి ఉన్నత అధికారులకు కాసుల వర్షం కురిపిస్తుందని తెలుస్తోంది. గత ఏడాది జరిగిన ఆడిటింగ్ లో కూడా స్టేట్మెంట్ వైస్ లోసుగులు బయట పడినట్లు తెలిసింది. అయితే అవన్నీ బయటికి రాకుండా కప్పిపుచ్చారని తెలిసింది. గడిచిన మూడేళ్ల నుండి ఫలానా మహిళా సంఘం మా మెప్మా ద్వారా అభివృద్ధి చెంది ఉంది అని ఏ రోజు ప్రకటించిన దాఖలాలు ఆ సంస్థలో కనిపించలేదు. ఈ మెప్మా కు సంబంధించిన మరింత సమాచారంతో అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మరో కథనం రాసేందుకు **"మేజర్ న్యూస్"** సంసిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాము.






- ఫౌండేషన్ లేకుండానే జైంట్ విల్ ఏర్పాటు...
- అన్ని బాక్సులు బిగించకుండా నిర్వహణకు సిద్ధం..
- అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతులు ఇచ్చారా..?

## కార్యాలయాల్లో కూర్చొని కాగితాలపై సంతకాలు పెట్టారా..!!

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

అనంతపురం జిల్లా కేంద్రంలోని రుద్రంపేట జాతీయ రహదారి 44 సమీపంలో బెంగళూరుకు చెందిన సన్ ఫన్ ఎగ్జిబిషన్ ఫ్రాంచైజీ వారు జలకన్య ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. అయితే..! ఈ ఎగ్జిబిషన్ కు ఫిట్నెస్ సర్టిఫికెట్ ఎవరు ఎలా ఇచ్చారన్నది ప్రశ్నార్థకంగా మారింది. 2018 సంవత్సరంలో బాలాజీ ట్రేడర్స్ ఎగ్జిబిషన్ సొసైటీ వారు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్లో జరిగిన జాయింట్ వీల్ ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. ఆ సమయంలో అప్పటి కలెక్టర్ ఎగ్జిబిషన్లో నిర్వహణ విషయంలో కఠిన చర్యలు తీసుకున్నారు. జెయింట్ వీల్ నిర్వహణకు అసలు అనుమతి ఇవ్వకూడదని ఆదేశాలు ఇచ్చారు.

### క్షేత్రస్థాయిలో పర్యటించారా.. కార్యాలయాల్లో కూర్చొని కాగితాలపై సంతకాలు పెట్టారా..!!

జలకన్య ఎగ్జిబిషన్ ఫిట్నెస్ సర్టిఫికెట్ పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సర్టిఫికెట్ జారీలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి పరీక్షించి సర్టిఫికెట్ జారీ చేస్తున్నారా..? లేక కార్యాలయాల్లో కూర్చొని కాగితాలపై సంతకాలు పెట్టారా..? ఏమాత్రం ఉదాసీనంగా వ్యవహరించిన ఇది ప్రాణాలతో చెలగాటం. **కలెక్టర్ సార్.. ఒకసారి భద్రత ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించగలరని అనంత ప్రజల విజ్ఞప్తి.**

### ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు వద్దు..

ప్రస్తుతం జలకన్య ఎగ్జిబిషన్ వారు భద్రత ప్రమాణాలకు తిలోదకాలు ఇచ్చి జెయింట్ వీల్, ఇతర ఆట పరికరాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా జైంట్ వీల్ విషయానికొస్తే గతంలో 60 అడుగులు ఉన్న జైంట్ వీల్ కే అనుమతులు ఇచ్చేందుకు తట పటాయించేవారు. ఇప్పుడు జలకన్య ఎగ్జిబిషన్ వారు 85 అడుగుల ఎత్తున ఎలాంటి ఫౌండేషన్ లేకుండా తుప్పు పట్టిన బోల్టులతో జైంట్ వీల్ ఏర్పాటు చేశారు. పైగా 24 బాక్సులు బిగించాల్సి ఉండగా అందులో 12 మాత్రమే బిగించారు. జెయింట్ వీల్ తిరుగుతున్న సమయంలో ఏమాత్రం గాలి అధికంగా వచ్చిన బోల్తా పడే ప్రమాదం లేకపోలేదని చెబుతున్నారు.



## వాహన తనిఖీలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్ టౌన్ పరిధిలో విజువల్ పోలీసింగ్ లో భాగంగా వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాసులు వాహన తనిఖీలు నిర్వహించారు డ్రైవింగ్ లైసెన్స్ లు, త్రిబుల్ డ్రైవింగ్ ల పై జరిమానాలు విధించారు. వన్ టౌన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. నిషేధిత వస్తువుల పై అక్రమ రవాణా పై తనిఖీలు నిర్వహించారు.

## ఉద్యోగ సోపానం పుస్తకాలు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యేకు వినతి



శింగనమల,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గ బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనమల నియోజక వర్గంలోని ప్రతి మండల కేంద్రంలోని లైబ్రరీ లో ఉద్యోగ ప్రిపరేషన్ కోసం కావలసిన పుస్తకాలను అందుబాటులో వుంచాలని కోరారు. టీఈటీ, డీఎస్సీ, గ్రూపు1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్4, రైల్వే జాబ్స్,సాఫ్ట్ వేర్ , ఇంజినీరింగ్, ఐఏఎస్, ఐపీఎస్ జాబ్ లకు పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.పుట్టుకతో అంగవైకల్యం కలిగిన వికలాంగులకు ఇంటర్ టూ పీజీ వరకు ఉన్న వికలాంగులకు ఫించన్ 6వేల నుండి 10వేల వరకు పెంచాలని,వారికి హాస్టల్ సదుపాయం కల్పించాలని తెలిపారు.పుట్లూరు మండల కేంద్రంలో ఆర్ డబ్ల్యూయస్ వారు వంగనూరు నుండి పుట్లూరు,నిట్టూరు మధ్యలో ఉన్న పల్లెలకు పైపు లైన్లు మరమ్మత్తు చేసి తాగు,సాగునీరు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, స్వరూప్ ,గంగాధర్,రాజశేఖర్ రెడ్డి,సుబ్బయ్య, రమేష్ బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లింలకు ప్రాధాన్యత కల్పించింది జగన్ ప్రభుత్వమే



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో ముస్లింలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా సంక్షేమ పథకాలు అందించి ప్రాధాన్యత కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైఎస్ఆర్సిపి గివెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మాజీ సీఎం జగన్ ప్రభుత్వములో ఉప ముఖ్యమంత్రి పదవి తో పాటు చరిత్రల లో ఏనాడు లేనివిధంగా ముస్లింలకు ఎన్నో గౌరవ ప్రదమైన రాజకీయ పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. పేద ముస్లిం వర్గాలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా వై ఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రస్తుతం టీడీపీ పార్టీ రాజకీయంగా బీజేపీ సనాతన బాటలో నడిచే పార్టీలతో పొత్తు తరువాత ముస్లింలకు సమానంగా న్యాయం గా దక్కవలసిన అన్ని విషయాలలో గుర్తింపు దక్కడం లేదన్నారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముస్లింలపై మొసలి కన్నీళ్లు, టీడీపీలో సైతం ముస్లీం మైనార్టీ నాయకులను కరివేపాకు గా వాడుకొంటున్నారని అనుమానం కలుగుతోందన్నారు. ఇటీవల నెల్లూరు జిల్లాలోని విడవలూరు లో ఒక టీడీపీ మైనార్టీ నాయకుడు తనకు పార్టీ పెద్దల ద్వారా తనకు అన్యాయం జరిగిందని ఆత్మహత్య యత్నం సంఘటనను చూస్తుంటే టీడీపీ కి కష్టపడి పనిచేసిన ముస్లీం నాయకులపై కూడా ప్రేమ లేదని తెలుస్తుందన్నారు. నెల్లూరు జిల్లా మైనార్టీ నాయకుడి తరహాలో రాష్ట్రంలో మైనార్టీలు అధికంగా ఉన్న ప్రతి జిల్లాలోను టీడీపీ మైనార్టీ నాయకులకు టీడీపీ పెద్దల ద్వారా అవమానాలు, అన్యాయాలు జరుగుతున్నట్లు ఇటీవలే జరుగుతున్న సంఘటనలే నిదర్శనమని తెలిపారు.

## పార్టీలకతీతంగా వికలాంగుడికి చేయూత



అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కే శివరం గ్రామంలో ఓ వికలాంగుడికి చేయూత నిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ రోజుల్లో రాజకీయ పార్టీలు అంటే ఒకరినొకరు తిట్టుకుంటూ, కొట్టుకుంటూ, ప్రాణాలను సైతం కోల్పోయే స్థితిలో ఉన్న రాజకీయ పార్టీల స్థితిగతులకు మంచి సందేశమే అనుకోవాలి. వివరాల్లోకెళితే గ్రామంలో ఓ నిరుపేద నిస్సహాయక స్థితిలో ఓ వికలాంగుడు వీల్ చైర్ లేక ఇబ్బంది పడడం గమనించిన గ్రామంలోని స్థానిక జనసేన నాయకులు శివకుమార్ యాదవ్, ధనుంజయ, కాంతరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వీర మల్లప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ గిరీష్, వైకాపా నాయకుడు ఈశ్వర్ మరియు చేతన్ కుమార్, వీఆర్వో కీర్తి రాజ్, తరుణ్ వీరందరూ కలిసి పార్టీలకతీతంగా మిత్ర బృందంతో గ్రామంలో ఓ వికలాంగునికి చేయూతనివ్వడం చాలా గర్వంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ మానవత్వంతో మనమందరం కలిసి వికలాంగుడైన సోదరుడు మిస్టర్ గోపికి వీల్‌చైర్‌ను బహుమతిగా ఇచ్చాము. ఈ చిన్న ప్రయత్నం పెద్ద ప్రభావం అంటూ అవసరంలో ఉన్నవారికి సహాయం చేస్తూనే, మన గ్రామంలో దయను వ్యాప్తి చేద్దాం అని ప్రతి ఒక్కరికీ ఇలాంటి కార్యక్రమాలకు మద్దతు ఇస్తూ గ్రామ ఐక్యతను కాపాడాలని కోరుతూ అలానే సహాయం చేసే చేతులు ముందుకు రావాలని, మానవత్వం, దయ ముఖ్యం అంటూ యువకులు పిలుపునిచ్చారు.

# ఏం(ఆ)దప్పా బరితెగించి దోచుడేనా!

- బత్తలపల్లి ఉపాధి పథకంలో వింతలే వింతలు - చనిపోయిన ఆత్మలతో పనులు చేయిస్తున్న ఘనత ఏపీఓదే
- ఆయన అవినీతి అక్రమాలపై విస్తూ గొలిపే నిజాలు - ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా వసూళ్ల పర్వం

**బత్తలపల్లి మేజర్ న్యూస్:**

ఉపాధి హామీ పథకం ఆ శాఖలోని కొందరికి అవినీతి అక్రమాలకు రాజమార్గంగా నిలుస్తోంది. ఎక్కడో బెంగళూరు చెన్నై హైదరాబాదులలో పనిచేసే సాఫ్ట్వేర్ ఉద్యోగులతో ఊరు వదిలి వెళ్ళిన వాళ్ళు కోటీశ్వరుల తో ఉపాధి పనులు చేయించడం తరచూ చూస్తున్నాం వింటున్నాం. బత్తలపల్లి మండలంలో మాత్రం ఉపాధి పనులు గుర్తుకొస్తే ప్రపంచంలోనే ఎనిమిదవ వింత చెప్పకనే తెలుస్తుంది. అక్కడ ఏకంగా చనిపోయిన ఆత్మలతో పనిచేయిస్తున్న ఘనత కూడా ఆ ఏపీఓకే దక్కుతుంది. చనిపోయిన ఆత్మలు బ్యాంకులకు వెళ్లి చేసిన పనులకు వచ్చిన కూలీని కూడా డ్రా చేసుకుంటున్నారంటే ఇక్కడ వింతల్లో ఇదొక భలే వింతగా చెప్పొచ్చు. స్థానికంగా ఉన్న వాళ్ళు మాత్రం ఇంటి పనుల నిమిత్తం వారానికి ఒక రోజైనా పనికి గైర్హాజరవుతుండగా ఆత్మలు మాత్రం రోజు పనికివచ్చే పరిస్థితిని ఆ అధికారి కల్పిస్తుండడం పలువురిని ఇప్పటికీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఆత్మలతో పనిచేసిన ఏపీవో కదా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల వ్యాప్తంగా దాదాపు 1500 మంది నుంచి 2000 మంది వరకు జాబ్ కార్డు లు కలిగి ఉండగా ఇందులో 40 శాతం పైగా పనికి రాకపోయినా వారం వారం బిల్లులు మాత్రం వారి అకౌంట్ లోకి భద్రంగా పడుతున్నాయి. ఇలా వచ్చిన డబ్బులను ఫిఫ్టీ ఫిఫ్టీ గా వెనక్కి లాగేసుకోవడం అక్కడ పరిపాటిగా మారింది. గత ప్రభుత్వంలో నుంచి పనిచేస్తున్న అధికారి కొత్త ప్రభుత్వంలో కూడా బదిలీ కాకుండా ఫెవికాల్ వీరునిగా అక్కడే ఉండడంతో ఎక్కడెక్కడ అవినీతి అక్రమాలు ఉంటాయో ఆయనకు అంది వేసిన చెయ్యి. దీంతో ఎవరి ద్వారా చేతికి మట్టి అంటకుండా జేబులను నింపుకోవాలో నేర్పరి. దీంతో ఫీల్డ్ అసిస్టెంట్లను మధ్యవర్తులుగా చేసుకొని అక్రమాలు అవినీతిలో తిమింగళమయ్యారు.

### ఉపాధిలో అవినీతి ఎలా జరుగుతుందంటే..

ఉపాధామీ పథకం ద్వారా పనులు చేయాలంటే జాబ్ కార్డు ముఖ్యం. జాబ్ కార్డు ఎవరికైతే ఉంటుందో వారికి ఏడాదిలో 100 రోజులు పాటు పనులు ప్రభుత్వం కల్పిస్తుంది. ఆ జాబ్ కార్డు ఇటువంటి అవినీతి అధికారులకు కల్పవృక్షమవుతోంది. మండలంలో తమ అనుకూలంగా ఉండే వారిని ఎంచుకొని వారి ద్వారా కొందరికి జాబ్ కార్డు సృష్టిస్తారు. ఇందులో 50 శాతం మంది కూడా పనికి వెళ్లారు అంటే ఎటువంటి అతిశయోక్తి లేదు. ప్రధానంగా ఇతర ప్రాంతాలలో ఉన్నవారికి, ఇతర రాష్ట్రాల్లో వివిధ ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తున్న, స్థానికంగా ధనవంతులై ఉన్న వారికి జాబ్ కార్డు తొందరగా దక్కుతుంది. ఎందుకంటే వారి ద్వారానే అవినీతి అక్రమాలకు పాల్పడడానికి రాచ రాజమార్గంగా నిలుస్తుంది. అక్రమ కార్డుదారులతో ముందుగా మాట్లాడుకున్న ఒప్పందం మేరకు వారి అకౌంట్ లోకి పడిన ఉపాధి పథకం డబ్బులను పర్సంటేజీ ప్రకారం తిరిగి లాక్కోవడం జరుగుతుంది. ఎందుకంటే వారు కూడా వచ్చిన మొత్తంలో వారు కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఆ మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తారు. అలా ఇవ్వకపోతే వచ్చేవారం వారికి బిల్లు పడదు . వారికి కూడా వచ్చే ఆదాయం పోతుంది కనుక రాలిన చాటికి గోవిందా అనుకొని ఆ అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ల గా నియమితులైన వారిచే అక్రమాలకు పాల్పడుతున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రైవేట్ వ్యక్తులు కావడంతో అధికారులు కూడా తమ చేతికి మట్టి అంటకుండా




వారితోనే అక్రమాలకు తరలింపుతున్నారు. ఈ విధంగా మండలం నుంచి ప్రతి వారం లక్షలాది రూపాయలు మిగులుతుండగా ప్రతినెల రూ.10 లక్షల నుంచి 15 లక్షలు దాకా అప్పనంగా మింగేస్తున్నారు.

### చనిపోయిన ఆత్మలతోనూ ఉపాధి పనులు....

చనిపోయిన ఆత్మలతోనూ ఉపాధి పనులు చేయిస్తున్న ఘనత మండలంలోని ఉపాధి హామీ పథకం అధికారికే చెల్లుతుంది. ఈయన అనుకుంటే ఎంతకైనా బరితెగిస్తారన్న విమర్శలు మండల వ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి. ప్రపంచంలో 8వ వింతను ప్రపంచానికి చాటాలనే మంచి ఆశయంతో ఆత్మలతో పనులు చేస్తున్నారని సందేహం ప్రతి ఒక్కరిలో మెదులుతోంది. గత ప్రభుత్వంలో ఇక్కడ విధుల్లో చేరిన ఏపీవో ప్రభుత్వం మారిన ఇక్కడే తిష్ట వేశారు. పలుకుబడి ఉపయోగించి బదిలీ కాకుండా ఇక్కడే పనిచేయడం కూడా ఆయన రాజకీయ పలుకుబడికి నిదర్శనంగా నిలుస్తోంది. గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు భారీగా చోటు చేసుకుంటుండడం అందులోనూ కొందరు రాజకీయ నాయకులు ఏపీఓతో మిలాఖత్ కావడంతో భారీగా ఉపాధి పనుల ద్వారా కోట్లకు పడగలెత్తారు. ఈ అధికారి గతంలో చనిపోయిన వారి చేత కూడా పనిచేసిన ఘనత ఉండటంతో వారి పేరుతో పనులు చేయించుకున్నట్లు మాస్టర్లు వేసి భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడుతూ వచ్చారు. అప్పటి అక్రమాలు ఇప్పటికీ కొనసాగిస్తూ అక్రమార్జనలు నాకు మించిన తిమింగలం లేదనే విషయాన్ని చెప్పకనే ఆ అధికారి చెబుతున్నారు.

### ఫీల్డ్ అసిస్టెంట్‌ల ద్వారా వస్తువుల పర్వం..

బత్తలపల్లి మండలంలో ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ప్రధాన అధికారి అవినీతి అక్రమాలకు హద్దు పద్దు లేకుండా పోతుంది. తమ చేతికి మట్టి అంటకుండా ఫీల్డ్ అసిస్టెంట్ల ద్వారా భారీ ఎత్తున అక్రమార్జనకు ఒడిగడుతున్నారు. బిల్లు పడగానే పనులకు రాని వారే కాదు పనులకు వచ్చిన సరే వారికి వచ్చిన కూలీ డబ్బులు ఫీల్డ్ అసిస్టెంట్లు వారి నిర్ణయించుకున్న దామాజా ప్రకారం తిరిగి వారి నుంచి వసూలు చేసి ఆ మొత్తాన్ని ఆ అధికారికి ముట్ట చెబుతుంటారు. అక్రమ వసూలు ద్వారా వచ్చిన మొత్తాన్ని ఎవరెవరికి ఎంత పర్సంటేజీ ప్రకారము ఇవ్వాలో వారికి చేరిపోతుంటుంది. ఇందులో ఫీల్డ్ అసిస్టెంట్ కూడా కొంతమేర వాటా వెళ్తుంది. అంతేకాకుండా అక్రమ వసూళ్లలో మండల స్థాయి అధికారితోపాటు మరికొందరికి కూడా చేరుతుందన్న విమర్శలు లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న ఈ పథకం ఇటువంటి అధికారుల ద్వారా నీరు గారి పోతోందన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి.

# గుత్తి రామకృష్ణ సేవలు చిరస్మరణీయం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు,పాత్రికేయులు గుత్తి రామకృష్ణ సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. గుత్తి రామకృష్ణ 110వ జయంతి వేడుకలను తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కృష్ణ కళామందిర్ లో నిర్వహించారు. ముందుగా గుత్తి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ముఖ్య అతిథులుగా గుత్తి రామకృష్ణ తనయుడు, సీనియర్ జర్నలిస్టు గుత్తి ఆనందవర్ధన్, గుంటి మురళీకృష్ణ, రచయితలు డా.గిరిధర ప్రసాద్ రాయ్, దాసన్నగారి కృష్ణమూర్తి, షేక్ రియాజుద్దీన్, డా. జూటూరు షరీఫ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనంతపురము జిల్లా చరిత్రలో గుత్తి రామకృష్ణది ఒక ప్రత్యేక అధ్యాయం అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, తొలితరం కథకులు, జర్నలిస్టుగా గుత్తి రామకృష్ణ విశేష సేవలందించారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలు శిక్ష అనుభవించి, పోలీసుల కాల్పుల్లో ఒక కన్ను కోల్పోయిన ధీరుడు గుత్తి రామకృష్ణ అన్నారు. ముఖ్యంగా ఆనాటి రాయలసీమ కరువు పరిస్థితులను కథల రూపంలో బయటి



ప్రపంచానికి తెలియజేసిన తొలి కథకులుగా పేరొందారన్నారు. గుత్తి రామకృష్ణ స్మృతిలో అడ్ యాక్ కమిటీను అయిన సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన దిశగా గుత్తి ఆనందవర్ధన్ గౌరవాధ్యక్షులు గా, తోట నాగరాజు కన్వీనర్ గా "తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు.త్వరలో " గుత్తి రామకృష్ణ స్మారక కమిటీ"గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టి.వి.రెడ్డి, తోట నాగరాజు, సింగరాయని శ్రీనివాసులు, కె.పి.రాజు, చెట్ల ఈరన్న, అల్తాఫ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



రాప్తాడు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఏర్పడే సంవత్సరము కాలం గడుస్తున్న రైతుల ను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ మండల కార్యదర్శి రవీంద్ర అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ శాఖ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి రవీంద్ర మాట్లాడుతూ వర్షాలు లేక అదును దాటిపోతున్న ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయక సహరాలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు రైతులకు ఏమి చేయకుండానే సుపరిపాలన తొలి అడుగు అని ఆడంబరాలకు పోయి సంబరాలు చేసుకుంటున్నారు . ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలం అన్నారు అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సహాయం ఇంతవరకు అందించలేదని, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టినందుకు సిద్ధమవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చలపతి ,శాఖ కార్యదర్శి ఆదినారాయణ సహాయ కార్యదర్శి మల్లన్న, లక్ష్మన్న, మల్లికార్జున, సోమనాథ్, రాజమ్మ, పెద్దయ్య, ఖలీల్,నాగప్ప, బాబయ్య, రసూల్,ఖాసీం పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ అభివృద్ధి..

### - టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్



రామగిరి మేజర్ న్యూస్: ప్రియతమ నేత రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగిరి మండలం కుంటిమద్ది గ్రామం 236 బూత్ లో డోర్ టు డోర్ కార్యక్రమాలను ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం తరపున వారికి అందిన సంక్షేమ పథకాలను గుర్చి ను తెలియపరచి మరియు భవిష్యత్తు లో తెలుగుదేశం పార్టీ తరపున వారికి అందించే సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. మరియు వారికి కావలసినటువంటి అవసరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశ ప్రభుత్వ లక్ష్యం ఒకటే ప్రజా సంక్షేమ అభివృద్ధి అని, తెలుగుదేశం ప్రభుత్వంతో మాత్రమే అభివృద్ధి జరుగుతుంది అని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు స్టోర్ డీలర్లు ఆనంద్, బూత్ కన్వీనర్ రఘురాములు, కో కన్వీనర్ మంద నరేష్, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్న పీర్ల పండుగ జలది కార్యక్రమం



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మసీద్ వీదిలో చిన్న పీర్ల పండుగ ఘనంగా జరిగింది . తొలుత పీర్లను ప్రతేక గజ మాలలు వివిధ రకాల పుష్పలతో ప్రతేక అలకరణ చేశారు. వేకువ జామున సన్నాయి మేళాలు , తప్పెట్ల నడు మ పీర్లను గ్రామంలో పలు వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రామ స్వామి దేవాలయం వద్ద పీర్లకు పైనిడై కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని చెక్కర చదివింపులు చేసుకొని స్వామి వారిపై తమ భక్తిని చాటుకున్నారు.పీర్ల అగ్నిగుండ ప్రవేశం చేయించారు . తదుపరి పీర్లను కోనేటి శివ ఆలయం వద్ద జలది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## వైకాపా బలోపేతానికి కృషి చేయండి

### - వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాల్యవంతం పెన్నోబులేసు

రాప్తాడు మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాల్యవంతం పెన్నోబులేసు అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని రాప్తాడులో ఆర్డిటి కమ్యూనిటీ భవనంలో వైయస్సార్సీపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జూటూరు లక్ష్మన్న ఆధ్వర్యంలో వైకాపా ఎస్సీ సెల్ గ్రామ, మండల , జిల్లాస్థాయి కమిటీలను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాల్యవంతం పెన్నోబులేసు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీలంతా ఐకమత్యంతో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై వైకాపా పార్టీ కృషి చేస్తుందని అన్నారు . రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధి చెందాలంటే వైకాపా పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఓబులేసు ,బీసీ నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు ,మాజీ మండల కన్వీనర్ శేఖర్, ,యూత్ కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి ,వైకాపా నాయకులు చంద్ర ,జయన్న తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఫ్యాక్షన్ సినిమాల్లో విలన్ తరహాలో

# వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారు

### - ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం

### - 7.9లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



ధర్మవరం మేజర్ న్యూస్: ఫ్యాక్షన్ సినిమాల్లో విలన్ తరహాలో వైసీపీ నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టణంలోని 22వ వార్డు, సాయినగర్ లో ఆయన సుపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. పథకాల పేర్లు చెబుతూ ఇందులో ఏ పథకమైనా రాలేదా అని ఆరా తీశారు. కాలనీ వాసులు కొన్ని సమస్యలను శ్రీరామ్ దృష్టికి తీసుకునివచ్చారు. వెంటనే సచివాలయ సిబ్బందిని పిలిపించి వీటికి పరిష్కారం చూపించాలని సూచించారు. కొన్ని కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందలేదని చెప్పగా... వాటన్నింటినీ సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పథకాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోని కత్తెకొట్టల గ్రామానికి చెందిన బన్నెల కళ్యాణ్ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొందారు. ఆరోగ్యశ్రీ వర్తించని కారణంగా ఆయనకు ఆర్థిక భారం ఉన్న నేపథ్యంలో సీఎంఆర్ ద్వారా 7లక్షల రూపాయల ఆర్థిక సాయం వచ్చేలా శ్రీరామ్ చూశారు. ఇందుకు సంబంధించిన చెక్కును ఆయన కళ్యాణ్ కు అందజేశారు. ఇందుకు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలన పై ప్రజల్లో సంతోషం కనిపిస్తోందని... అయితే కొన్ని సమస్యలు కూడా తమ దృష్టికి తీసుకొస్తున్నారన్నారు. వీటన్నింటిని తప్పకుండా పరిష్కరించుకుంటూ ముందుకెళ్తామన్నారు. వైసిపి నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్ని ఎలా భయభ్రాంతులకు గురి చేశారో... ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టించి ఇబ్బంది పెట్టి వ్యవహరించారో ఇప్పుడు కూడా అదే దోరణితో వ్యవహరి స్తున్నారన్నారు. తాజాగా పేర్నినాని వ్యాఖ్యలు మాతో పాటు వారి సొంత పార్టీ నేతల్ని కూడా రెచ్చగొట్టేలా చేశారన్నారు. మీ వ్యాఖ్యల వలన వైసీపీ కార్యకర్తలు గొడవలు పడితే ఆ తర్వాత వచ్చే కేసులు ఎవరు భరిస్తారన్నారు. బహిరంగంగా నరుకుతాం, కొడుతాం అంటూ బహిరంగ వ్యాఖ్యలు చేస్తుంటే పరిస్థితులు ఎక్కడికి దారి తీస్తాయ న్నారు. అయితే టీడీపీ శ్రేణులకు ఇవన్నీ పట్టించుకోకుండా నాలుగేళ్ల పాటు ప్రజలకు మంచి చేయడంలోనే ఉండాలని మేము విజ్ఞప్తి చేస్తున్నామని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షులు సుధాకర్, మాజీ ఎంపీపీ మద్దిలేటి, చేనేత ప్రముఖులు సందా రాఘవ, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, మహేష్ చౌదరి, ఫణి కుమార్, బొట్టు కిష్ట, జింకల రాజన్న, అనిల్ పాల్గొన్నారు.

## ముస్లింలు రిజర్వేషన్ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి

### - ముస్లిం సంక్షేమ రాష్ట్ర సంఘం అధ్యక్షులు కలందర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ముస్లింల సంక్షేమానికి, విద్యా ఉద్యోగాలలో ప్రాధాన్యత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీఈ కేటగిరి రిజర్వేషన్ల కింద అవకాశం లేక జనరల్ కేటగిరీ కింద ఉన్న పటాన్, సయ్యద్, మొగల్ వర్గాల చెందిన నిరు పేదలు ఈడబ్ల్యూఎస్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముస్లిం సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కలందర్ పేర్కొన్నారు. ముస్లిం ల సంక్షేమానికి అభివృ ద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఈ కేటగిరీలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తుందని, ఇందులో షేక్ విభాగానికి చెందిన వారు మాత్రమే లబ్ది పొందు తున్నారన్నారు.
ముస్లిం సామాజిక వర్గానికి చెందిన పఠాన్, సయ్యద్, మొగల్ వంటి వర్గాల వారు జనరల్ కేటగిరి కింద పరిగణిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీఈ కేటగిరికి చెందని వారుగా పరిగణించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ కేటగిరి రాష్ట్రాన్ని మాత్రమే వర్తిస్తోంద న్నారు. తద్వారా ముస్లిం వర్గాలకు చెందిన పఠాన్ సయ్య ద్ మొగల్ వర్గాల వారు జనరల్ కేటగిరి గా పరిగణించడం వలన వారికి ప్రభు త్వం అందిస్తున్న రిజర్వేషన్లు పొందలేని పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఓసి కేటగిరి లోని అన్ని వర్గాల సంక్షేమానికి ఈడబ్ల్యూఎస్ కోటా కింద 10 శాతం రిజర్వేషన్లు అందిస్తు న్నాయని, ముస్లిం ల లో జనరల్ కేటగిరిగా గుర్తిస్తున్న పఠాన్, సయ్యద్, మొగల్ వర్గాలలో అధిక శాతం మంది నిరుపేదలు ఉన్నారన్నారు. నిరక్ష రాస్యత, అవగాహన లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈడబ్ల్యూఎస్ పథకాన్ని ముస్లిం సమాజంలో జనరల్ కేటగిరి కింద ఉన్న వర్గాల వారు అవకాశాలు కోల్పోతున్నారన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ కోటా కింద జనరల్ కేటగిరి లోని అన్ని వర్గాల వారికి కేంద్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తోందని, కుటుంబ వార్షికోదా యం 8 లక్షల లోపు ఉన్నవారు, ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా కేంద్ర రాష్ట్ర ఉద్యోగాలలో తోపాటు, సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఉద్యోగాలతో పాటు, ఐఐటి, నీట్ వంటి విద్యా ప్రవేశ పరీక్షలకు హాజరు అయ్యే అవకాశం ఉందని, ముస్లింలలో జనరల్ కేటగిరీ కింద ఉన్న నిరుపేద వర్గాల వారు ఈ డబ్ల్యూ ఎస్ కింద అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మోసపూరితమైన పాలన కూటమి ప్రభు త్వానిది

### - కదిరి నియోజక వర్గ ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్



నల్లచెరువు, మేజర్ న్యూస్ :తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేస్తు న్న కూటమి ప్రభుత్వ మని కదిరి వైఎస్ ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మక్బూల్ అహ్మద్ అన్నారు. మండల కేంద్రంలోని వైయస్సార్సీపి మండ ల కన్వీనర్ రవికుమా ర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు షూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా కదిరి నియో జకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ హిందూపురం పార్ల మెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి. రాష్ట్ర ఆక్టివిటీ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. కదిరి నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తప్పుడు హామీలతో సూపర్ సిక్స్ అంటూ అధికారంలోకి వచ్చి ఎటువంటి పథకాలను సైతం అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టిన మోసపూరిత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని. కేవలం స్వార్థం కోసం జనాలను నిరంతరం మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని. న్నారు. హిందూపురం పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్సీపి నేతల పట్ల కక్షపూరితమైన వాతావరణం కొనసాగుతుందని. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలకే పరిమితం అయ్యారని . విమానాల్లో తిరగడం తప్ప తాను ప్రజలకు చేసిన సేవ ఏంటి అని ప్రశ్నించారు. రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాస్ రెడ్డి , ఎంపీ టీసీలు, సుమియా రఫీ, కోనపల్లి రమణారెడ్డి, భాస్కర్ రెడ్డి. కోనపల్లి నరసిం హారెడ్డి, సర్పంచ్ యూసుఫ్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు బొమ్మిరెడ్డి నరసిం హారెడ్డి, రమణారెడ్డి, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణం, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, మాజీ సర్పంచ్ అక్బర్, మాజీ ఆలయ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి. సోమిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు భావా ఖాన్, మున్సూర్, కరీమ్, నజీర్, నీలకం ఠారెడ్డి, నాగిరెడ్డి, కళ్యాణ్ లతోపాటు పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 16న మడకశిర నగరపంచాయతీ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక

**– మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్**

మడకశిర, మేజర్ న్యూస్: నగరపంచాయతీ చైర్మన్,వైస్ చైర్మన్ల ఎంపిక ఎన్నిక నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం శావేనెయ్ ఆదేశాల మేరకు ఇదే నెల 16న బుధవారం ఉదయం 11గంటలకు స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో జరిగే చైర్మన్,వైస్ చైర్మన్ల ఎంపికకు 20మంది కౌన్సిలర్లు తప్పక హాజరు కావాల్సిందింగా కమిషనర్ కోరారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో 20 వార్డులకు గాను 15వార్డుల్లో వైసీపీకి చెందిన కౌన్సిలర్లు గెలిచి చైర్మన్ గా లక్ష్మీనరసమ్మ,వైస్ చైర్మన్‌గా రామచంద్ర రెడ్డిలను ఎన్నుకున్న విషయం



తెల్సిందే. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలువురు వైసీపీ కి చెందిన కౌన్సిలర్లు టిడిపిలో చేరిన విషయం తెల్సిందే.ఈ నేపత్యంలో వైసీపీ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానంలో 15 మంది కౌన్సిలర్లు టిడిపికి జై కొట్టిన విషయం తెల్సిందే.దింతో ఇదే నెల 16న కొత్తగా చైర్మన్,వైస్ చైర్మన్ ల ఎపికకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికను నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు.

# సోలార్ పార్క్ ఏర్పాటుకై రైతులతో సమావేశం

**– తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి**

మడకశిర,మేజర్ న్యూస్: నేడు సోమవారం మడకశిర ప్రాంతంలో సోలార్ పార్క్ ఏర్పాటుకు మడకశిర మండలం బుళ్ల సముద్రం గ్రామం సమీపంలోని హైవే రోడ్డు పక్కనఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నేడు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, రైతుల సమావేశానికి ముఖ్య అతిథుగా ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు హాజరవ్వుతారన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన సంవత్సరంలోనే మడకశిర ప్రాంతంలో 2వేలు మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో సోలార్ పార్క్ ను మడకశిర మండలంలోని బుల్లసముద్రం, హారేసముద్రం, వైబి హళ్లి, కల్లుమర్రి, మణురు, సి.కోడిగేపల్లి ప్రాంతంలో ఏర్పాటుకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపిందన్నారు.మడకశిర ప్రాంతంపై ప్రత్యేక అభిమానాన్ని కనబర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ ప్రాంత రైతులు ఎంతగానో రుణపడి ఉన్నామన్నారు.



ఈ ప్రాంతంలోని భూములు బీడు భూములుగా నిరూపయోగంగా ఉన్న సందర్భంలో ఈ సోలార్ పార్క్ నిర్మాణం జరగడం వలన రైతులు ఆర్థికంగా బలపడడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఈ నేపథ్యంలో సందర్భంగా నేడు సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే రైతుల సమావేశానికి పై తెలిపిన ఆరు గ్రామ పంచాయితీలలోని రైతులందరు తప్పక హాజరు కావాలని అయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సోలార్ పార్క్ ను ఏర్పాటు చేయనున్న సంస్థ ప్రతినిధులు కూడా పాల్గొననున్నారన్నారు. కావున మన ప్రాంత రైతులు అందరూ తప్పకుండా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా అయన కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ కన్వీనర్ లక్ష్మీ నారాయణ,ప్రస్తుత మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు అవగాహన కార్యక్రమాలు




పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో ఆదివారం మహిళలకు, మహిళ పిఎస్ డి.ఎస్.పి ఆదినారాయణ పర్యవేక్షణలో శక్తి టీం బృందాలు పోలీస్ సిబ్బంది కలిసి శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి ఒక్కరూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని ,112 మరియు 1930 సైబర్ నేరాలపై అవగాహన ఫోక్సో చట్టాలపై, బాల్య వివాహాలు ,ఈవ్ టీజింగ్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరిగినది. వన్ స్టాప్ సెంటర్ ప్రాధాన్యత గురించి వాళ్లకు అవగాహన కల్పించడం జరిగినది. అమ్మాయిల సెల్ ఫోన్లలో శక్తి యాప్ లో డౌన్లోడ్ చేసుకోవాలని వారికి శక్తి యాప్ యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం బృందాలు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల పరిధిలోని బిసలమానేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయ నిర్మాణానికి బెంగ ఈూరుకు చెందిన బూరుదు గుంట జనార్ధన్ ఆదివారం రూ.50 వేలు విరాళం అందజే శారు. భజన మందిర స్థానంలో దాతల సహ కారంతో గ్రామస్తులు కమిటీ గా ఏర్పడి శ్రీరామ ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ నెలాఖరున రామా లయ ప్రారంభోత్సవానికి కమిటీ సభ్యులు సన్నాహాలు ప్రారంభిం చారు. ఈ నేప థ్యంలో బూరుగుంట జనార్ధన్ కమిటీ సభ్యులు ప్రభాకర్, రాజశేఖర్, వెంకటాచారి, చిన్నది మూర్తిలకు అందించగా వారు దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలు



పరిగి మేజర్ న్యూస్: మండలపరిధిలోని పెద్దిరెడ్డిపల్లిలో మొహర్రం పండుగను ఘనంగా జరుపుకున్నారు. పీర్ల ఊరేగింపు ఘనంగా కుల మతాలకు అతీతంగా హిందూ, ముస్లింలు కలిసి మొహరం పండు గను నిర్వహించారు. గ్రామంలో తొమ్మిది రోజుల నుంచి పీర్లను నెలకొల్పి పీర్లను డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించారు. పిల్లలు, పెద్దలు కోలాటాలు, ఆటపాటలతో డప్పుచప్పుళ్ల మధ్య పీర్ల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ వేడుకలలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి స్థానిక ప్రజలతోపాటు పాల్గొన్నారు.అనంతరం పీర్ల సవారీలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ఎస్ఐ రంగడు యాదవ్ గారికి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకల్లో మొహరం నిర్వాహకులు కొండారెడ్డి, నరసారెడ్డి నారాయణ రెడ్డి జూలారెడ్డి వార్డ్ మెంబర్ హక్కులప్ప శివప్ప అశోక్ సిద్ధారెడ్డి రాజా మురళి వినోద్ హరి కుమార్ మంజునాథ్ తలారి సిద్ధప్ప గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏడాదిలో ఎంతో ప్రగతి



పరిగి మేజర్ న్యూస్:ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యత క్రమంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని శిరేకోళ%శీ% ఎక్స్ ఎంపిటిసి రాజు గోపాల్ చెప్పారు. పరిగి మండలం ధనాపురం గ్రామంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ జౌళిశాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు రాజగోపాల్ నీలకంఠరెడ్డి పంచాయతీ కన్వీనర్ నాగభూషణం జగన్నాథ్ రెడ్డి మారుతి మద్దిలేటి ఆధ్వర్యంలో అదివారం సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను స్థానికులకు అందించారు. స్థానికులను ప్రభుత్వ పనితీరుపై ఆరా తీయగా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబులేశప్ప సంజీవమూర్తి జయప్ప చి0గిరప్ప రామకృష్ణ ఎస్ రామాంజినేయులు వంశీ తలారి రామకృష్ణ సుబ్రయప్ప శివన్న చంద్ర అశోక్ విశ్వనాథురాజు అక్కులప్ప మహేష్ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జ్వరంతో బాధపడుతూ గ్రీన్ అంబాసిడర్ మృతి



అగళి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగళి పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్ గా పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ మంజునాథ్ జ్వరంతో బాధపడుతూ ఆదివారం తుమ కూరు లోని శ్రీదేవి హాస్పిటల్లో మృతి చెందినట్లు పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ తెలిపారు. మంజునాథ్ అగళి లో 10 ఏళ్లుగా పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తుండేవా డు. గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఉండేవాడని కర్ణాటకలోని శిర ఆసుపత్రిలో టైఫాయిడ్ జ్వరానికి చికిత్స పొందుతూ అక్కడి వైద్యుల సలహామేరకు మెరుగైన వైద్య చికిత్స కోసం తుంకూర్ ఆస్పత్రికి తీసుకెళ్లగా శ్రీదేవి హాస్పిటల్లోచికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడు మంజునాథ్ చాలా బీద కుటుంబమని ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కుటుంబీకులతో పాటు గ్రామస్తులు కోరుతున్నారు.

## గునేపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



అమరాపురం పల్లె వెలుగు న్యూస్ : మండల పరిధిలోని గునేపల్లి గ్రామం నందు తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు గునేపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో వారి సన్నిహితులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఏడాదిలో తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, యువతకు ఉద్యోగాలు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, ఈ ఏడాదిలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి కరపత్రాల అందించి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ తెదేపా అధ్యక్షుడు తిప్పజ్జ, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి, కుమారస్వామి, దయానంద, ఉమేష్, రామచంద్రప్ప, ఎంపీటీసీ ఓంకార స్వామి, ఎమ్మార్ తిప్పే స్వామి, క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, ఎంజారప్ప, ఉపాధ్యక్షుడు హరీష్ కుమార్, బూత్ ఇంచార్జ్ కృష్ణ, డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో కదిరి విద్యార్థుల ప్రతిభ

**– 9 మెడల్స్‌ను కైవసం చేసుకున్న విద్యార్థులు**

కదిరి, మేజర్ న్యూస్ :



ఈ నెల 12, 13 తేదీలలో తిరుపతి గిరి జన భవన్‌లో నిర్వ హిం చిన గ్రాప్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో కదిరి కి చెందిన విద్యార్థుల ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో మెరిశారు. 9 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా, వారిలో 3 మంది బాలికలు, 6 మంది బాలురు ఉన్నారు. విద్యార్థులు 4 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్ ను సాధించారు. పట్టణం లోని సెయింట్ థామస్ స్కూల్ విద్యార్థులు డింబు శ్రీ, యశ్వంత్ రాజేష్ తొలి స్థానాన్ని (గోల్డ్) కైవసం చేసుకు న్నారు. అలాగే వర్షిత మూడో స్థానంలో నిలిచింది (బ్రాంజ్) సాధించింది. బ్లూ మూన్ స్కూల్, కాలేజ్ నుండి మనోహర్, విష్ణు మూడో స్థానంలో నిలిచారు (బ్రాంజ్). నికిత రెండో స్థానాన్ని (సిల్వర్) సాధించడం జరిగింది. నల్లచెరువు ఏపీ మోడల్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థి జయవర్ధన్ కూడా తొలి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధిం చాడు. ఈ విజయం వెనుక కరాటే మాస్టర్ షేక్షావలి శిక్షణ, మార్గదర్శనం కీలకంగా నిలిచింది. విద్యార్థులు పట్టుదలతో శ్రమించి రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటారు. ఆయా విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా ఇనగలూరు పీర్ల జలధి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో ఆదివారం మొహరం పండుగను పురస్క రించుకొని ఘనంగా పీర్ల జలధి కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. గత వారం నుండి పీర్ల పండుగ వేడుకలు జరిగాయి. ఆదివారం సాయంత్రం గ్రామస్తులు అగ్ని గుండం వద్ద అల్లావు తొక్కారు. అనంతరం పీర్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్ని గుండం ఆనంద, ఉత్సవాల మధ్య జల్ది ఘనంగా జరిగింది. కుల, మతాలకు అతీతంగా మొహరం పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తూ ఉంది. గ్రామ పెద్దలు, పోలీసుల సహకారం తో ప్రశాంతంగా మొహరం వేడుకలు నిర్వహించుకున్నారు. జలధి కార్యక్రమంతో పీర్ల పండుగ ం ముగిసినట్లు ముజావర్ తెలిపారు.



# నాయకులుగా కాదు... సేవకులుగా మీ ఇంటికొచ్చాము

## – ప్రజల సాక్షిగా ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకునే బాధ్యత మా మీదే – మంత్రి ఎస్కేవై, పరిటాల, చిలకం

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం ప్రజల గుండెల్లో ఎన్నాళ్లుగానో పేరుకుపోయిన సమస్యలను తెలుసుకోవడమే ఈ పాదయాత్రల ఉద్దేశం అని మంత్రి సత్య కుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, చిలకం మధు లు పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ చేపట్టిన పాదయాత్రకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పాదయాత్రకు తాము సైతం అంటూ మంత్రికి మద్దతుగా నిలిచారు. కూటమిలోని మూడు పార్టీలు ఐక్యంగా పాదయాత్రలో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కొన్ని సమస్యలు అప్పటికక్కడే పరిష్కరిస్తూ ముందుకు కదిలారు. చివరి రోజైన మూడవరోజు ఆదివారం పట్టణంలోని 21,22, వార్డులైన జోగోనుకుంట, పార్థసారథి నగర్, సాయి నగర్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. పట్టా ఇచ్చారు. కానీ దాని స్థితి ఏంటి తెలియదు. ఇలాంటి అనేక సమస్యల్ని ప్రజలు ఎదుర్కొంటున్నారు. నన్ను ఎంచుకున్న ప్రజలకు సమస్యలే పరిష్కారమయ్యే దారిలో తీసుకెళ్తానని ఇదే నా సంకల్పం, అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇవాళ చాలా మందిని కలిసాను. ఇల్లు మంజూరైంది అని చెబుతున్నారు. కానీ స్థలం ఎక్కడుందో తెలియదన్నారు. ఇది ప్రజలకు మిగిలిపోయిన అస్పష్టత అన్నారు. ఇందుకు కారణాలను సచివాలయ సిబ్బంది హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ధర్మవరం చేనేతలకు కొత్త శక్తి ఇవ్వాలనే లక్ష్యంతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు కేంద్రం ఇన్ ప్రిన్సిపల్ ఆమోదం తెలిపింది. కేంద్రం నుంచి 30 కోట్లు, రాష్ట్రం నుంచి 10 కోట్లు కలిపి మొత్తం 40 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నామన్నారు. అలాగే గత ఐదేళ్లలో పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ పాడయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఏరియాల్లో రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకే 87 కిలోమీటర్ల స్టేట్ హైవే అప్గ్రేడ్ చేయడానికి ప్రతిపాదనలు



పంపించాం. ఇందులో 27 కిలోమీటర్ల బైపాస్ రోడ్ కూడా ఉందన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల ఆశలకి తగిన విధంగా సమస్యలు పరిష్కరించడానికి తమ సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, టిడిపి అధ్యక్షులు పరి సే సుధాకర్, చేనేత ప్రముఖులు సందా రాఘవ, మహేష్ చౌదరి, పురుషోత్తం గౌడ్, కొత్తపేట ఆది, బొట్టు కిష్ట, జింకల రాజన్న బిజెపి పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు అడ్డగిరి శ్యామ, రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, ఓబులేష్, పోతుకుంట రాజు, ఎన్డీఏ కూటమి మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈడిగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల అందజేత

హిందూపురం కల్చరల్ మేజర్ న్యూస్:– ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం,హిందూపురం వారి ఆధ్వర్యంలో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 133 మంది విద్యార్థులకు ఆదివారం ఈడిగ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ నందు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కే.ఈ. ప్రభాకర్ , గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి చేతుల మీదుగా పురస్కారాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా అధ్యక్షులు శేఖర్ గౌడ్, సెక్రటరీ వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సంస్థ 1988వ సంవత్సరంలో దేమకేతేపల్లి అంజినప్ప ఫౌండర్ గా ప్రారంభించబడింది అని తరువాతి కాలంలో దాతల సహకారంతో హాస్టల్ నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పించామని తెలిపారు . అదేవిధంగా 2020 వ సంవత్సరం నందు ఫంక్షన్ హాల్ నిర్మించి ఈడిగ కులస్తుల శుభకార్యాలకు సగం బాడుగకే అందజేస్తునట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ అదేవిధంగా గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్ల వాడకం తగ్గించుకొని ఒక లక్ష్యంతో ముందుకెళ్లాలని, ఉన్నత



విద్యను అభ్యసించి ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని భవిష్యత్లో కులస్తులెవరు పేదరికంలో మగ్గకూడదని ఆకాంక్షించారు. అదేవిధంగా సూగూరు ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ రామకృష్ణప్ప , సీనియర్ నాయకులు ఆదిమూర్తి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 133 మంది విద్యార్థులకు 11 లక్షల రూపాయలు నగదు పురస్కారాలు అందజేశామని, తాము చేస్తున్న సేవ కార్యక్రమాలకు మెచ్చి ఈ కార్యక్రమానికి తన వంతు సహాయంగా ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస రావు లక్ష రూపాయలు అందించారని వచ్చే ఏడాది అందజేయు ప్రతిభా పురస్కారాలకు ఎమ్మెల్యే బాలకృష్ణ 10 లక్షల రూపాయలు అందజేస్తానని హామీ ఇచ్చినట్లు తెలుపుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ కి సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం యొక్క మాజీ అధ్యకులు దేమకేతేపల్లి వెంకటనారాయణప్ప, పుల్లా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిన్నప్పయ్య, రిటైర్డ్ డీఈఓ మునయ్య, దేవేంద్రప్ప, కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్, మాజీ కౌన్సిలర్ హరినాథ్ గౌడ్, రవీంద్రనాథ్, లక్ష్మీపతి లతో పాటు, సర్పంచులు తిరుమలేష్ , ఆనంద్ మరియు మాజీ సర్పంచులు లక్ష్మి నరసప్ప, సోమశేఖర్ పాల్గొన్నారు.

# వైసిపి నాయకుడికి ఆలూరు ఆర్థిక సహాయం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన



వైయస్సార్సీపీ నాయకుడు, ఎస్సీ కాలనీకి చెందిన బొందలవాడ నారాయణ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతు న్నారు. వారికి ఆర్థిక సహాయంగా రూ.20,000ను వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,వైయస్సార్సీపీ ఎన్నారై గ్లోబల్ వింగ్ కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆదివారం అనంతపురంలోని తన నివాసంలో నారాయణ కుమారుడు మహేష్‌కు అందజేశారు.

# అనారోగ్యంతో మహిళ ఆత్మహత్య

పరిగి మేజర్ న్యూస్: మండలంలోని పుట్టగుర్లపల్లి గ్రామానికి చెందిన మంజుల (22) అనే మహిళ అనారోగ్య సమస్యలు భరించలేక అదివారం ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్సై రంగడు యాదవ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మోద పంచాయతీ పుట్టగుర్లపల్లి చెందిన మంజులకు అదే గ్రామానికి చెందిన జై చంద్రకు వివాహమై నాలుగు సంవత్సరాలు అవుతుంది. కడుపు నొప్పితో బాధపడుతూఎవరూ లేని సమయంలో ఇంటిదగ్గర ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# దిమ్మగుడిలో 30 సంవత్సరాల తరువాత మొహర్రం వేడుకలు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పోలీసుల చొరవతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న మొహరం వేడుకలు ప్రశాంతతే ధ్యేయంగా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టిన ఎస్సై ఆంజనేయులకి కృతజ్ఞతలు తెలియజేసిన దిమ్మగుడి గ్రామ ప్రజలు 1996 సం మొహర్రం సందర్భంగా జరిగిన అల్లర్ల వలన దిమ్మగుడి గ్రామంలో అప్పటినుండి మొహర్రం పండుగ జరపలేకపోయామని 2025 ఈ సం గ్రామంలో మొహర్రం పండుగ జరుపాలని గ్రామ పెద్దలు నిర్ణయించి పోలీస్ లను ఆశ్రయించారు. తాడిపత్రి ఎఎస్పీ దిమ్మగుడి గ్రామాన్ని సందర్శించి గ్రామసభ నిర్వహించి గత 10 రోజుల వివిధ సందర్భాల్లో లు పలుమార్లు అన్ని సామజిక వర్గాల వారితో చర్చలు గ్రామ కట్టుబాటు ప్రకారం ఎటువంటి గొడవలు లేకుండా జరుపుకోవాలని చెప్పడం జరిగింది.

శాంతి భద్రతలకు విగాతం కలుగకుండా గ్రామ పెద్దలను బైండ్ ఓవర్ చేసి పీర్ల చావిడిలోకి అన్ని కులాల వారికి ప్రవేశం కల్పించి తాడిపత్రి ఏఎస్పీ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్ట్ ఏర్పాటు చేసి గ్రామంలో చిన్న సరిగెత్తు, పెద్దసరిగేత్తు, జలది రోజు పీర్ల ఊరేగింపు లో ఎటువంటి అల్లర్లు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు 30 సం ల తర్వాత గ్రామస్తులు అందరూ ఐకమత్యం గా మొహర్రం జరుపుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు.





## బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం నూతన కార్యవర్గం ఎంపిక

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం లోని మూడవ రోడ్డులో ఉన్న బ్రాహ్మణ విద్యార్థి వసతి గృహం లో ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. సర్వసభ్య సమావేశంలో తొలుత 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించి జమా, ఖర్చులు నివేదిక ప్రవేశపెట్టారు. సభ్యుల సదరు నివేదికను ఆమోదించారు. అనంతరం సంఘం ఎన్నికల అధికారి గా సుందరేశం ఆధ్వర్యంలో 4 సంవత్సరాల కాలపరిమితి కి గాను ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షుడిగా హొసూరు రామసుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు గా శరధిందు రాఘవేంద్ర జోషి, ప్రధాన కార్యదర్శిగా సంధ్యావందనం బద్రీనాథ్, ట్రెజరర్ గా పాణ్యం శ్రీధర్, సహాయ కార్యదర్శి గా, కరణం సత్యనారాయణ, వెంకట నారాయణ, ఎక్స్ అఫీషియో సభ్యునిగా సుంకే సుల సత్యనారాయణ, లను ఎంపిక చేశారు. అలాగే ఈసీ మెంబర్లను కూడా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామ సుబ్రమణ్యం రావు మాట్లాడుతూ వసతి గృహం దశాబ్దాల కాలం నుండి పేద బ్రాహ్మణులకు ఉచిత వసతి కల్పిస్తూ ఎంతో ఉన్నతకి తీసుకువెళ్లింది అన్నారు. బ్రాహ్మణ వసతి గృహ అభివృద్ధికి దాతలు ముందుకు వస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో పేద బ్రాహ్మణుల ఎవరైనా ఉంటే వారు వసతి గృహంలో ప్రవేశం పొందవచ్చు అన్నారు. దాతలు సహాయం అందించవలసిన వారు.o919398048981, 9441294584 నెంబర్లకు ఫోన్ చేయవలసిందిగా కోరారు

## జంతు సంక్షేమమే ప్రజా భద్రతకు పునాది

### ధర్మవరం ఏబిసి కేంద్రాన్ని సందర్శించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్యం భద్రత పౌర పరిశుభ్రతతో పాటు జంతు సంక్షేమం పట్ల రాష్ట్ర నిబద్ధతను పునరుద్ఘా టించిన సందర్శనలో భాగంగా ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిశీలించారు. అక్కడ మౌలిక వసతులు అందు బాటులో ఉన్న వైద్య సిబ్బంది షర్టిలైజేషన్ విధానాలపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ధర్మవరం పట్టణంలో సుమారు మూడు వేల వీధి కుక్కలు ఉన్నట్లు దాదాపుగా అంచనా వేయడం జరిగిందని వీటి వల్ల పిల్లలు గుర్తులు పౌరులు ఎదుర్కొంటున్న ప్రమాదాలను గమనించి మంత్రి వీధి కుక్కల జనాభా నియంత్రణను అత్యవసరంగా చేపట్టాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. షర్టిలైజేషన్, వాక్సినేషన్ ప్రక్రియ లను వేగవంతం చేయడంతో పాటు భారత జంతు సంక్షేమ బోర్డు మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని మంత్రి స్పష్టం చేశారు. జంతువుల సంక్షేమాన్ని క్షీణతకు గురి చేయకుండా ప్రజల భద్రతకు ము ప్పుగా మారే పరిస్థితులను నిర్మూలించేందుకు మున్సిపల్ అధికారులు కార్మి కులు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో మెలగా లని సూచించారు. వీధి కుక్కల నియంత్రణలో మానవీయంగా జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు.

వ్యాక్సినేషన్ డ్రైవ్ లను మరింత వేగంగా నిర్వహించడంతో పాటు క్రమం తప్పకుండా ప్రవేశించిన కొనసాగించాలని సూచించారు. ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రంగా భద్రంగా ఉంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. అందులో భాగంగానే ఏబీసీ సెంటర్ల పాత్రను మరింత బలోపేతం చేస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజా అవసరాలపై స్పందించే పాలన అందించడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, డి ఈ ప్రకాష్, రూరల్ అధ్యక్షులు చంద్ర, సాంసన్, భాస్కర్, పోతుకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పేరు చెప్పి మట్టి అక్రమ తరలింపుపై

# టిడిపి నాయకుడు ఆగ్రహం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మంత్రి పేరు చెప్పి ఇటుకుల బట్టికి అక్రమంగా మట్టి తరలింపు పై టిడిపి నాయకుడు ఆగ్రహం వ్యక్త పరిచినట్లుగా సమాచారం. గోరంట్ల మండల పరిధిలోని జగనన్న కాలనీ సమీపంలో ఉన్న ఓ ఇటికల బట్టి నిర్వాహకుడు తన ఇటికల బట్టి కోసం గోరంట్ల పెద్ద చెరువు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా యద్దేచ్ఛంగా మట్టిని తరలిస్తూ ఘటన చోటుచేసుకుంది. అక్రమ మట్టి తరలింపుపై ఎవరైనా ప్రశ్నించిన నిలదీసిన అలాంటి వారికి అక్రమ మట్టి తరలింపు దారుడు చెప్పే ఒకే ఒక సమాధానం తనకు చెరువులో మట్టిని తోలుకోవడానికి మంత్రి సవితమ్మ చెప్పారని ఇటుకుల బట్టి నిర్వాహకుడు బాహాటంగా ప్రచారం చేసుకోవడం పరిపాటిగా మారిందని శనివారం పెద్ద చెరువు నుండి మట్టిని తరలిస్తుండగా స్థానిక తెలుగుదేశం పార్టీ నేత లోకేష్ యువసైన్యం యువ నాయకుడు మట్టి తరలింపు అనుమతులు ఉన్నాయా ప్రశ్నించగా మంత్రి సవితమ్మ చెప్పారంటూ సమాచారం ఇచ్చినట్లుగా దీనిపై అయన ఆరా తీయగా ఇది తప్పుడు సమాచారం అని తప్పుడు ప్రచారం చేస్తావా అంటూ టిడిపి యువనేత నీలదీసినట్లు ప్రచారం జోరుగా సాగుతావుంది. మంత్రి పేరు చెప్పుకుంటూ ఇలాంటి అక్రమాలకు పాల్పడితే సాహించేది లేదని అక్రమ మట్టి తరలింపు దారుడుని గట్టిగా టిడిపి యువనేత మందలించినట్లు తెలిసింది భవిష్యత్ లో మంత్రి పేరు చెప్పుకుని ఎవరైనా మట్టిని అక్రమంగా తరలిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని అయన హెచ్చరించినట్లుగా తెలియవచ్చింది. ఇదిలా ఉండగా అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తున్న విషయాన్నీ సంబదించిన మండల స్థాయి అధికారి ఆరా తీసి అక్రమ మట్టి తరలింపు దారుడుని ప్రశ్నిస్తే తనకు చెరువు మట్టి తరలించడానికి సంబదించిన డివిజనల్ స్థాయి అధికారి అనుమతులు ఇచ్చినట్లు పెద్ద చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఇటీకాల వ్యాపారి సమాధానం చెప్పుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ వ్యవహారంపై సంబదించిన ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి నిజానిజాలు నిగ్గు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## భక్తిశ్రద్ధలతో ఆషాఢమాస నవశక్తి పూజ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కళ్యాణదుర్గం రోడ్డులోని శివశక్తి ఆల యంలో ఆషాఢమాస నవశక్తి పూజ లు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అవోపా మహిళా విభాగ్ ప్రెసిడెంట్ గూడూరు అనురాధ ఆధ్వర్యంలో 150 మంది మహిళలతో ఉదయం 10 గంటలకు పండితుల వేదమం త్రోచ్ఛారణలతో ఆశీర్వచనాలతో మహిళలు పసుపు కుంకుమ పూలు గాజులు పూలమాలలు పట్టుచీరలతో పిండి వంటలతో అమ్మవారి కలశాన్ని శిరస్సు మీద ధరించి కొంతమంది బోనం శిరస్సు మీద ధరించి గుడి చుట్టూ ప్రదర్శ నం చేసి గుడి లోపల ఆశీనులను చేశారు. అమ్మవారికి పూజలు పారాయణం సుమంగళి పూజ, అమ్మవారిని శాకాంబరిగా అలంకరించి సుమంగళ పూజలో పెట్టిన 101 మంగళసూత్రాలను పండితులు పూజ చేసిన తర్వాత వ్రతంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంగళ సూత్రాలను పంపిణీ చేసి ప్రతి ఒక్కరికి వారి ఇంట్లో పూజలు నిర్వహించే తరుణంలో కలశాలకు అలంకరించుకోవడానికి ఉంటుందని పంపిణీ చేశారు. మహామంగళారతి తర్వాత శివశక్తి ఆలయం లక్ష్మీనారాయణ దంపతులకు సన్మానము జిల్లా అధ్యక్షురాలు జయలక్ష్మి మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ నిర్మలా దేవి తాళంకి కళ్యాణి సన్మానము చేశారు. ఊంజల్ సేవ నిర్వహించి వచ్చిన మహిళలు మహిళ విభాగ సభ్యులు గోరింటాకు పెట్టడం కొన్ని అమ్మవారి పాటలకు మహిళలు భక్తితో నాట్యం చేసిన తర్వాత వచ్చిన భక్తులందరికీ అట్లు కుడుములు చక్ర పొంగలి ఆవకాయ అన్నము దద్దోజనం ప్రసాద వినియోగం చేశారు కార్యక్రమంలో కన్వీనర్ కాకుమాని చంద్రకళ జనరల్ సెక్రెటరీ గీతా కుమారి ట్రెజరర్ రమాదేవి ఉమెన్ ఎంపవర్మెంట్ లీడర్ మేడా కృష్ణవేణి వైస్ ప్రెసిడెంట్ సంధ్య పరుచూరి విజయలక్ష్మి పుష్పాంజలి జాయింట్ సెక్రెటరీలు తబ్జుల శిరీష జూటూరి శిరీష త్రివేణి హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

### సిపిఎం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రజలపై ఆర్థిక భారాలను మోపే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎం నగర్ కార్యదర్శి వి రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో నగరంలో అపార్ట్మెంట్లు, ప్రజల నివాసాల వద్దకు వెళ్లి .. స్మార్ట్ మీటర్లు వద్దు, ట్రూప్ ఆప్ చార్జీలు రద్దు చేయాలని క్యూఆర్ స్కాన్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబుకు విద్యుత్ భారాలను ప్రజల ఫిర్యాదులు చేశారు. విద్యుత్ సంస్కరణలు, ఒప్పందాల పేరుతో కార్పొరేట్ శక్తులకు మేలు చేసి.... ప్రజలను అప్పుల పాలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నా యని, ఈ చర్యలు మానుకోవాలని రామి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఇర్ఫాన్, ఎర్రి స్వామి, లక్ష్మీనారాయణ, లక్ష్మి నరసింహ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్కదేవతల పరస మహోత్సవములో ఎద్దుల బండ్ల పోటీలు



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** పుట్టపర్తి మండ లం పరిదిలో ని సుబ్బరా యన పల్లి సమీపంలో అటవీ ప్రాంతంలో వెలసిన చౌటకుంట అక్కమ్మ దేవతల పరస మహో త్సవం ఆదివారం కనుల పండవగ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అక్కదేవతల చుట్టూ ఎడ్ల బండిలో ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారులు అమ్మవారికి కుంకుమా ర్చన చేశారు. భారీ సంఖ్యలో వచ్చిన భక్తులు అక్కమ్మ గార్లకు ముడుపులు తీర్చుకున్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ

ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పదో రోజు తరువాత జాతరలో అక్కదేవతలకు వివిధ పరిమళాలు విరజల్లె ద్రవాలతో 50 రకాల పూలు పత్తర్లతో అక్కదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అమ్మవార్ల జాతరలో ఎద్దుల పందాలు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తాయని ఈ అక్కదేవతల జాతరకు పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కాకుండా పక్క రాష్ట్రమైన కర్ణాటక నుంచి కూడా భారీగా భక్తులు తరలి వచ్చి అమ్మవార్ల ఆశీస్సులు పొందుతారని. జాతరలో పూజా మహోత్సవాలు నిర్వహించడం వల్ల నేటి తరానికి పురాతన సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయడమే కాకుండా వారిని ధర్మ మార్గంలో నడిపించడానికి మార్గదర్శకాలు అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తో పాటు శ్రీరామ్ నాయక్, బొమ్మయ్య, పెదబల్లి సహకార సంఘం ప్రెసిడెంట్ విజయ్ కుమార్, సత్య సాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్లు, జిల్లా నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ మహిళకు ఆశ్రయం కల్పించిన బెరాక వృద్ధ ఆశ్రమం



కూడేరు మేజర్ న్యూస్ :- కూడేరు మండలంలోని గొట్టుకూరు గ్రామం లో ఉన్న బెరాకా వృద్ధ ఆశ్రమం అర్ధరాత్రి వేళ మహిళకు ఆశ్రయం కల్పించింది. వివరాల్లోకి వెళితే కూడేరు మండలం అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై అనుమానాస్పదంగా సంచరిస్తున్న మహిళను బెరాక ఆశ్రమం వారు గమనించారు. రాత్రి ఆశ్రమంలో వసతి కల్పించారు. ఈమె సింగనమల మండలం చిన్న జలాలపురం గ్రామానికి చెందిన బి లక్ష్మీదేవి అని ఈమె భర్త చలపతి రెండవ పెళ్లి చేసుకుని ఈమెను వదిలేసినట్లు . తనను చంపడానికి ప్రయత్నిస్తున్నట్లు అందుకే నేను ఇల్లు వదిలిపెట్టి బయటికి వచ్చినట్లు తెలిపిందని ఆశ్రమ నిర్వాహకులు శ్రీరాములు విలేకరులకు తెలిపారు. ఆమె భర్త పై సింగనమల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు పది సంవత్సరాల వయసు ఉన్న ఇద్దరు పిల్లలు తమకు కావాలని ఎలాగైనా తమ పిల్లలు తనకి ఇప్పిస్తే వారిని ఎలాగైనా నేను పోషించుకుంటానని తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బాధితురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ.. దిక్కుతోచని స్థితిలో ఉన్న నన్ను శుక్రవారం రాత్రి బెరకా ఆశ్రమం వారు భోజనం పెట్టి ఆశ్రమం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపి. ఐసిడిఎస్ ఏడి ఇదే ఆశ్రమంలో ఉంటాను అని విన్నవించుకుది.

## ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.. ఏపిటిఎఫ్




కదిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ యొక్క జోనల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కమతం ఆది బయన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. పి ఆర్ సి ని ప్రకటించాలని, పెండింగ్ డి ఏ లను వెంటనే ప్రకటిం చాలి,ఉపాధ్యాయులకు బకాయిలు ఉన్న అరియర్స్ వెంటనే ఇవ్వాలని, ఇటీవల బదిలీల పై వెళ్లిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలను వెంటనే ఇచ్చి వారి జీతాలను వెంటనే జమ చేయాలి, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు, ఉపా ధ్యాయులు డి. నారా యణ, ఏ. జనార్ధన్, పి.నారాయణ, వి. రమణారెడ్డి, డి.రాజ శేఖర్ శ్రీవాణి, జె.ఎస్.మహబూబ్ బాషా, మర్రి రామ మోహన్, ఎం నరసింగ్ నాయక్, వి.వెంకట రమణారెడ్డి, ఎమ్. వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కె.రమేష్ కుమార్, జి.శివారెడ్డి, గణేష్ కుమార్, రాంకు మార్,ఎం వెంకటరామిరెడ్డి, అనిల్ సంపత్ కుమార్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటు... మాజీ సర్పంచ్ ముత్యాలు

### - మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు...

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం గరి మేకల పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి గారి లక్ష్మీనారాయణ రెడ్డి అనారోగ్య కారణాలతో మరణించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి యొక్క ఆదేశములతో పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపాన్ని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బిల్లే ముత్యాలు మాట్లాడుతూ సీనియర్ నాయకుడు మృతి పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో చాలా చురుగ్గా పాల్గొనే వాడని ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ బిల్లే ముత్యాలన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్ పరంధామ, ఎస్ వెంకటాచలపతి, వడ్డే వెంకటేశులు, జి వెంకటరామిరెడ్డి, జి గోపాలప్ప , కె మారుతి, కె శివన్న, జి గోవింద్ రెడ్డి,జి మూర్తి యాదవ్, ఆదినారాయణ ,రాధా కృష్ణ, నారాయణ యాదవ్, గురు, మీసాల సుబ్బరాయుడు, తదితర కార్యకర్తలు హాజరైనారు.



# ఆగస్టు 3న ఆత్మీయ సన్మాన కార్యక్రమం

### - పోస్టర్ల ఆవిష్కరణ

కదిరి, మేజర్ న్యూస్ : రిజర్వేషన్ల పరిరక్షణ సమితి , రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఆగస్టు 3న బహు జన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం" నకు సంబంధించిన పోస్టర్లను విడుదలనాయకులు ఆదివారం పట్టణంలోని పూలే విగ్రహం వద్ద విడుదల చేశారు.రిజర్వేషన్ల పరి రక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ పాతుల నాగరాజు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడు తూ దేశంలో కులాల వారీగా జనాభా లెక్కలను చేపట్టాలని కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతి స్తూ అన్ని రాజకీయ పార్టీ నాయకులకు, ఉద్యమ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా అన్ని రంగాలలో సమాన వాటా ఇవ్వాలని చట్ట బద్ధమైన రిజర్వేషన్ల కోసం కృషి చేయాలని 56 శాతం, బిసి జనాభాను 46 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని డిమాం డ్ చేశారు. ఉద్యోగ అధ్యక్షులు డాక్టర్ నారాయణ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ రాజ్యసభకు ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ లేవని దానికోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం అన్ని రాజకీయ పార్టీలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా ప్రతినిధులకు వచ్చే నెల 3 ఆత్మీయ సన్మా న కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమాన్ని బహుజన ఉద్యోగులు, మేధావులు, ప్రజా సంఘాలు, కుల సంఘాల ఉద్యోగులు నాయకులు, కవులు, కళాకారులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, విద్యార్థుల సంఘాల నాయకులు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో బీసీ నాయ కులు మోహన్ గాంధీ, మైనారిటీ నాయకులు , సలార్, హరి కృష్ణ శంకర్ యాదవ్ , దళిత నాయకులు గంగాద్రి, రాజా, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## వికె సతీమణి పార్వతమ్మ మృతి

### - సిపిఐ జిల్లా నాయకుల నివాళి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు గుత్తి మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ వి.కె.ఆదినారాయణరెడ్డి సతీమణి వికె పార్వతమ్మ (101) అనంతపురం నగరంలోని మెదటి రోడ్డు స్వగృహములో ఆదివారం తుది శ్వాస విడిచారు. వికె సతీమణి పార్వతమ్మను వికె సమకాలికులు మినహా సిపిఐకి సంబంధించిన ప్రతి ఒక్కరూ అమ్మా అని ఆప్యాయంగా పిలిచేవారు.పార్వతమ్మ మృతి విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శులు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జున, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి,బి కేశవరెడ్డి,ఎన్. శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, టి. నారాయణస్వామి,నగర సహాయ కార్యదర్శులు బి. రమణయ్య, వి. కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కుల్లాయిస్వామి, సిపిఐ కార్యకర్తలు నివాళులర్పించారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని పొద రాళ్లపల్లి సమీ పాన ఆదివారం సాయంత్రం జాతీయ రహదారిపై లారీ ఢీ కొని తెలుగుదేశం పార్టీకి చెందిన నాయ కులు రామస్వామి తండా నివాసి శ్రీనివాసులు నాయక్ (62) మృతి చెందాడు. శ్రీనివాసులు నాయక్ సొంత పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంలో స్వగ్రామమైన రామస్వామి తండా నుంచి ముందుకు వస్తుండగా కుర్రాళ్ళ పల్లి సమీపాన గల జాతీయ రహదారిపై పుట్టపర్తి వైపు నుండి ముదిగుబ్బ కు వస్తున్న టిప్పర్ ఢీకొని తీవ్ర గాయాలపాలై మృతి చెందాడు. బాధితులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సప్తగిరి సర్కిల్లో జరిమానాలు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్లో విజువల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిఐ వెంకటేశ్వర నాయక్ జరిమానాలు విధించారు. పర్మిట్ లేకుండా వెళ్తున్న, వాహనాలు తనిఖీ చేశారు. లైసెన్స్ లేకుండా వెళ్తున్న వాహనాలపై జరిమానాలు, విధించారు. బైక్ ల పై త్రిబుల్ రైడింగ్ వెళ్తున్న వారిని ఆపి జాగ్రత్తలు చెప్పి ఫైన్ లు వేశారు.

